TO-DAY TELANGANA News Channel
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

**విలేకరులు కావలెను**

మా తెలుగు దినపత్రిక, న్యూస్ ఛానల్‌కు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో, అన్ని మండలాల్లో రిపోర్టర్లుగా పనిచేయాలన్న ఉత్సాహం, మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన కలిగిన ఔత్సాహిక యువతీ యువకులకు మా ఆహ్వానం. వివరాలకు సంప్రదించండి.

**98665 32777**

TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక | నిజం మా నైజం

**పంచాంగం - 23 జూన్ 2025 - సోమవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - తె. 5:47
సూర్యాస్తమయం - సా. 6:49
తిథి - త్రయోదశి రా. 10:09 వరకు
తరువాత చతుర్దశి
సంస్కృత వారం - ఇందు వాసరః
నక్షత్రం - కృతిక మ. 3:15 వరకు - తరువాత రోహిణి
యోగం - ధృతి మ. 1:14 వరకు
కరణం - గరజి ఉ. 11:46 వరకు, గరజి ఉ. 11:46 వరకు
వర్జ్యం - తె. 5:41 నుండి ఉ. 7:07 వరకు
దుర్ముహూర్తం - మ. 3:20 నుండి సా. 4:12 వరకు, మ. 3:20 నుండి సా. 4:12 వరకు
రాహుకాలం - ఉ. 7:24 నుండి ఉ. 9:02 వరకు
యమగండం - ఉ. 10:40 నుండి మ. 12:18 వరకు
గుళికాకాలం - మ. 1:56 నుండి మ. 3:34 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:11 నుండి తె. 4:59 వరకు
అమృత ఘడియలు - మ. 1:06 నుండి మ. 2:33 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:52 నుండి మ. 12:44 వరకు

సంపుటి: 2 సంచిక: 237 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సోమవారం, జూన్ 23 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,



### నేడు పంచాయతీ ఎన్నికలపై

## కీలక నిర్ణయం

హైదరాబాద్, టుడే తెలంగాణ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు

మిగతా 2లో...

### ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్‌లో మాట్లాడిన

# ప్రధాని మోదీ





ఇరాన్,టుడే తెలంగాణ : ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం మధ్యాహ్నం ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిపై వారు చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు.'ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిపై మేం వివరంగా చర్చించాం. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇటీవల మరింత తీవ్రం కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాను. ఉద్రిక్తతలను తగ్గించుకునేందుకు ఇరుదేశాలు ప్రయత్నించాలని సూచించాను. ఇరుదేశాల్లో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడం కోసం చర్చలు, దౌత్య మార్గాల ద్వారా ముందుకు వెళ్లాలని సలహా ఇచ్చాను' అని ప్రధాని వెల్లడించారు.కాగా ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అంతకంతకే పెరుగుతున్నాయి. ఇవాళ ఇజ్రాయెల్ తరఫున అమెరికా కూడా యుద్ధంలోకి దిగడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. అయితే అమెరికా తమపై ప్రత్యక్ష దాడికి దిగడంపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమపై దాడులు చేస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది.

మిగతా 2లో...

### కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై

## సమీక్షకు రంగం సిద్ధం



అమరావతి, టుడే తెలంగాణ : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన తొలి ఏడాది పాలనను సమీక్షించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. జూన్ 23న అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న సమీక్షా సమావేశం కీలకంగా ఉండనుంది. ఈ సమావేశంలో పాలనపరమైన ప్రగతి, అమలైన సంక్షేమ కార్యక్రమాలు, శాఖల పరిధిలో చేపట్టిన చర్యలు, భవిష్యత్ లక్ష్యాలపై మంత్రిమండలి సభ్యులు, ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించనున్నారు.

మిగతా 2లో...

### మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ

## ఇళ్లు కట్టించి తీరుతాం

**☛మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




హైదరాబాద్, టుడే తెలంగాణ : రానున్న మూడున్న రేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వ ర్యంలో నిర్వ హించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బిఆర్‌ఎస్ నాయకులు రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని రెవెన్యూ, గృహ నిర్మాణ

మిగతా 2లో...



### బడ్జెట్ నిధులను అన్ని శాఖలు,

## విభాగాలకు సమానంగా పంచాలి

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క**

హైదరాబాద్ టుడే తెలంగాణ : నాన్ ట్యాక్స్ రెవెన్యూపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్, కేపిటల్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. భట్టి మాట్లాడుతూ.. గత పథకాలను ఒక్కటీ ఆపకుండా అమలు చేస్తున్నామని అన్నారు. కొత్తగా రూ.33,600 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది ప్రభుత్వానికి ఒఆర్‌ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాలేదని పేర్కొన్నారు.

మిగతా 2లో...

## బాంబు పేల్చిన ఇరాన్..

**☛'హర్మూజ్ జలసంధి' మూసివేత!**




టెహ్రాన్,టుడే తెలంగాణ : తమ దేశం లోని అణు స్థావరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రా యెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్ ప్రపంచదేశాలకు షాక్ ఇచ్చింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు కీలకంగా ఉన్న హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా రోజూ వారి చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతుంది. దీంతో దీన్ని మూసివేయడం ద్వారా శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవడమే కాక.. ప్రపంచదేశాల మద్దతును కూడగట్టుకోవాలనే యోచనలో ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయం ద్వారా భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత్ తన అవసరాల్లో 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి ఎగుమతి చేసుకుంటోంది. అందులో 40 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతోంది. దీంతో ప్రభుత్వం తన 74 రోజుల చమురు నిల్వలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాక.. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ నిర్ణయం రూపాయి విలువపైనా

మిగతా 2లో...



### బీసీలకు 42 శాతంవాటా

## ఇవ్వాల్సిందే!

హైదరాబాద్,టుడే తెలంగాణ : రాజ్యాధికారంలో బీసీలకు భాగస్వా మ్యం క ల్పించేలా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తె లంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సరైన వాటా ఇవ్వాలని, కేంద్రం పై నెపం వేసి తప్పించుకోవాలనుకుంటే బడుగుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఆదివారం విద్యానగర్ లోని బిసి భవ న్ కు వచ్చిన కవిత, బీసీ సం క్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, ఎంపీ అర్. కృష్ణయ్యతో భేటీ అయ్యారు. బీసీల సమ స్యలు, 42 శాతం రిజర్వేషన్లు వంటి అంశాలపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించిన అనంతరం కృష్ణయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల హక్కుల కోసం చేస్తున్న ఉద్యమానికి మద్ధతు కోరడానికి వచ్చినట్టు చెప్పారు. గత 50ఏళ్లకు పైగా కృష్ణయ్య చేసిన, చేస్తున్న పోరాటా ల ఫలితంగానే బడగుల జీవితాలకు వెలుగులు వస్తున్నాయని గుర్తు చేశారు. కృష్ణయ్య బీసీల ఆశాజ్యోతి అని, బలహీన వర్గాల కోసం

మిగతా 2లో...

### ఎంకే స్టాలిన్‌పై పవన్‌కల్యాణ్

## సంచలన వ్యాఖ్యలు



మానాడు,టుడే తెలంగాణ : డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచల న వ్యాఖ్యలు చేశారు. మానాడుపై డీఎంకే నేతలు రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. మా మతాన్ని

మిగతా 2లో...

### కెసిఆర్‌కు రేవంత్ సర్కారే

## రక్షణ కవచం



హైదరాబాద్, టుడే తెలంగాణ : కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచంలా మారిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిందని ఆరోపించారు.

### ఎక్కడికక్కడే నిలిచిపోయిన

## గ్రామ పంచాయతీల అభివృద్ధి



హైదరాబాద్,టుడే తెలంగాణ : నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచా యతీల అభివృద్ధి ఎక్కడికక్కడే నిలిచిపోయి ందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, పంచాయతీ నిధుల విడుదల, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం లేఖ లేఖ రాశారు. గ్రామాలలో వీధి దీపాల

మిగతా 2లో...

### బనకచర్ల విషయంలో

## తగ్గే ప్రసక్తే లేదు

**మహేష్ కుమార్ గౌడ్**



వివరాలు 2లో

TO-DAY TELANGANA ఈరోజు తెలంగాణ

## నేడు పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

సచివాలంయలో మంత్రివర్గ సమావేశం జరుగనున్నది. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్ల ప్రాజెక్ట్, రాజీవ్ యువ వికాసం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కేబినెట్ సమావేశంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ స్థాయిలో జరిగే ఎన్నికల షెడ్యూల్‌పై ప్రాథమిక చర్చ జరిగే అవకాశం ఉంది. తద్వారా స్థానిక సంస్థల పాలనను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలిసింది. మంత్రివర్గ సమావేశం నిర్ణయాల ద్వారా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై సమీక్షకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తేదీ అయిన జూన్ 12న ఈ సమీక్షా కార్యక్రమం జరగాల్సి ఉండగా, అహ్మదాబాద్ సమీపంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో అది వాయిదా వేయాల్సి వచ్చింది. తాజాగా నిర్ణయించిన తేదీపై సమావేశం నిర్వహించి, తొలి ఏడాదిలో తీసుకున్న కీలక నిర్ణయాలు, సాధించిన పురోగతి, పాలనా మార్పులను ప్రభుత్వం విశ్లేషించనుంది. ఈ సమీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శాఖల ప్రధానులు, ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ, పార్లమెంట్ సభ్యులు హాజరవుతారు. మొదటి ఏడాదిలో చేసిన పనులను సమీక్షించడంతోపాటు, రెండవ ఏడాది కార్యాచరణ, ఆచరణలో పెట్టాల్సిన ప్రణాళికలపై చర్చ సాగనుంది.అటు నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి లక్ష్యాలను ఎలా చేరుకోవాలి, ప్రజ ల ఆశలను ఎలా నెరవేర్చాలి అనే దానిపై చర్చకు అవకాశం ఉం ది. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం, పాలనా విపరిణామాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం బహుముఖ అభివృద్ధిపై దృష్టి పెట్టింది.దీర్ఘకాలిక లక్ష్యాల కింద 'స్వర్ణాంధ్ర ఏ2047' పథకం రూపకల్పన జరిగింది. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం, పెట్టుబడుల రాక, పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగావకాశాల కల్పన వంటి కీలక అంశాలపై వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సమీక్ష సీఎం చంద్రబాబు మంత్రుల సమక్షంలో విందులో పాల్గొననున్నారు.

## బాంబు పేల్చిన ఇరాన్..

(మొదటి పేజీ తరువాయి)

పడుతుంది. ప్రపంచదేశాలు వినియోగించే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి)లోనూ 20 శాతం ఇక్కడి నుంచే సరఫరా జరుగుతోంది. ఈ నౌకలన్నీ హార్మోజ్ జలసంధి మీదుగానే రాకపోకలు సాగించాలి. ఇప్పుడు ఈ జలసంధిని మూస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయం కారణంగా భారత్‌లో ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## బీసీలకు 42 శాతం వాటా ఇవ్వాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి చేసే ఉద్యమానికి అండగా నిలవాలని కోరుతున్నట్టు చెప్పారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందు కు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని, రిజర్వేషన్లపై మంత్రులు తలో మాట మాట్లాడటంతోనే కోటా అంశం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అందువల్ల నే బీసీల వాటా సాధనకు చేసే పోరాటానికి కలిసి రావాలన్నారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుం చి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టానికి అనుగు ణంగా వెంటనే ప్రభుత్వ జిఓ జారీ చేసి ఎన్నికలు జరపా లన్నారు. బలహీన వర్గాలకు మద్దతుగా పోరాటం చేయడానికి కవిత ముందుకు రావడం శు భపరి ణామమని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బోల శివ, జాగృతి కార్యదర్శి నవీన్ చారి, మల్లేష్ , రామ కృష్ణ, అనంతయ్య , జిల్లా నరేందర్ పృద్విగౌడ్, రాందేవ్, మణికంఠ, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బనకచర్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదు: మహేష్ కుమార్ గౌడ్




హైదరాబాద్,జూన్ 22: స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. అయినవారి పేర్లు వెల్లడించాలని సిట్ ను కోరుతున్నానని చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు భావిస్తున్నాం అని తెలియజేశారు.

## మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుం టున్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి శాంతిభద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని అన్నారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో 93 వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30 వేలు మొండిగోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద వాడి ఇంటి కలను నెరవేర్చి దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. 8 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు. దానికి నెలకు రూ.6,500 కోట్లు అసలు, వడ్డీ కలిపి తాము బ్యాంకులకు చెల్లిస్తున్నామని తెలిపారు.. అప్పు ఉన్న మాట వాస్తవం. అప్పు పుట్టని మాట వాస్తవం..అయినా ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్ర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యుడు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్నపేట, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిబంధనలు సడలించాలని కోరారు. సన్న బియ్యం, రైతు భరోసా, బీమా అన్నింటి పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నదని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావోకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. భూమి ఉన్న ప్రతి వ్యక్తికి భూ భారతి చట్టం ఒక వరం అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, శాసనమండలి మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్‌పి సిఓఒ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడే నిలిచిపోయిన గ్రామ పంచాయతీల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్‌టిఎ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చిందని అన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో కె.చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారని చెప్పారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయని వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగిందని,దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారని తెలిపారు. అదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు, చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల డిమాండ్ చేశారు. అలాగే అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని, వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని అన్నారు. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయం అని, వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచం:బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం జరుగుతోం దని, ఈ ప్రాజెక్టు విషయంలో తమ పార్టీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, ప్రధానమంత్రి మోడీ చెప్పిన మాటలే పార్టీ విధానం అన్నారు. ఈ ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అన్నారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సిబిఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కెసిఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. ఇన్ని లక్షల కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోడీ ఏ ఆధారాల్లేకుండా కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిందని చెబుతారా? ఆలోచించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇక కెసిఆర్ కుటుంబం ఏస్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సిబిఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారుసులతో కాళేశ్వరం కట్టా రని బిఆర్ఎస్ చెబుతుంటే ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా? వాస్తవాలు ఆధారాలతో సహా ప్రజల ముందుంచాలని కోరుతున్నామని అన్నారు.కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేంది? రూ.లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముంది? కాళేశ్వరం వల్ల భూగర్భజలాలు పెరిగాయి.. పంట దిగుబడి పెరిగింది.. కాల్వలు నిండాయని చెప్పడం పచ్చి అబద్ధం అని మండిపడ్డారు. కాళేశ్వరంలో నీళ్ల లేకపోయినా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చింది కదా? మరి దీనికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వానలు పడి కాలువలు, చెరువులు నిండితే కాళేశ్వరం వల్లే అవనీ నిండినట్లు ఫోజులు కొట్టిన దుర్మార్గులు బిఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకు సాగాలన్నదే తమ పార్టీ అభిమతం అన్నారు. 'కెసిఆర్‌కు నోటీసులు ఒట్టి డ్రామా. అందుకే ఎన్ని కేసులున్నా అరెస్ట్ చేయడం లేదు.. మాకు అధికారం ఉంటే ఈపాటికే కెసిఆర్‌ను, అవినీతి పరులను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లం. రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా కేంద్రమే నేరుగా సిబిఐతో విచారణ చేయించే అవకాశముంటే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఈపాటికే వాళ్లను బొక్కలో వేసేవాళ్లం' అని అన్నారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ వేర్వేరు కాదు..** నిజానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కానేకాదని, సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ రెండు పార్టీలు నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవనందునే డిజైన్‌ను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర 165 టిఎంసిల నీటి లభ్యత ఉందని సాక్షాత్తు సిడబ్ల్యూసిఏ రిపోర్ట్ ఇచ్చిందన్నారు. తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టు కడితే రూ.38 వేల కోట్లతోనే పూర్తయితది, కానీ కెసిఆర్ కుటుంబానికి కమీషన్లు రావు.. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్‌ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును 1 లక్షా 20 వేల కోట్లకు పెంచి ఎటిఎంలా వాడుకున్నరని ఆరోపించారు.'కాళేశ్వరం సహా అన్ని నిర్ణయాలు కెసిఆర్ ఒక్కరే సొంతంగా తీసుకున్నారన్నది నిజం. ఆ మాట ఆయనే చాలాసార్లు చెప్పిండు కదా. నదులకు నడక నేర్పింది కెసిఆరేనని ఆ కుటుంబమంతా మాట్లాడింది కదా? ఇయాళ ఎందుకు మాట మారుస్తున్నారు? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం తనది కాదని ఎందుకు తోకముడుస్తున్నారు..? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టు స్థలాలపై మంత్రి ఉత్తమ్‌తో మట్లాడతా..కరీంనగర్ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన ఫైల్ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాటాడానని పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోనూ మాట్లాడి తప్పకుండా స్థలాలిచ్చేలా కృషి చేస్తానని అన్నారు. మిగిలిన అర్హు లైన జర్నలిస్టులందరికీ కూడా స్థలాలు ఇప్పించేందుకు యత్నిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తప్పకుండా స్థలాలిచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు.

## ట్రంప్‌ను నోబెల్ పురస్కారానికి సిఫారసు చేసిన పాక్..

- తీవ్రస్థాయిలో స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్,జూన్ 22:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎస్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు.ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద



అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు.గాజాలో జాతి విధ్వంసం జరుగుతోందని.. అమెరికా దాని గురించి ఆందోళన చెందడం లేదని.. ఇజ్రాయెల్ ప్రభుత్వ నేరాలను దాచడమే అమెరికా విధానమన్నారు. గాజాలో జరుగుతున్నది జాతి విధ్వంసం గురించి ఎవరూ మాట్లాడడం లేదని.. ఇజ్రాయెల్‌లో ఎన్ని అణు నిల్వలు ఉన్నాయో ఎవరూ ఎందుకు అడగడం లేదు? ప్రశ్నించారు. అమెరికా ఇక్కడితోనే ఆగదని.. తన మాటలను గుర్తించాలన్నారు. రాబోయే ఐదు పదేళ్లలో ఇరాన్ సైతం ఇదే చేస్తుందని.. ఇతర దేశాలు సహాయం అందిస్తాయన్నారు. అణుబాంబులు, అణ్వాయుధాలు కలిగి ఉండడం ఇజ్రాయెల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక నిరోధకమని ఇప్పుడు గ్రహించిందని.. అంతర్జాతీయ చట్టాన్ని,



## ఎంకే స్టాలిన్‌పై పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించడానికి మీరెవరని ప్రశ్నించారు. హిందువు హిందువుగా ఉండకూడదా అని నిలదీశారు. దయచేసి తమను రెచ్చగొట్టవద్దని అన్నారు. హిందువులను అవమానిస్తారు.. ప్రశ్నిస్తే సెక్యులరిజం అంటారని డీఎంకే నేతలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, పవన్ కల్యాణ్ ఈ రోజు(ఆదివారం) తమిళ నాడులోని మధురైలో పర్యటించారు. మధురైలోని తిరుపరకుంద్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మ తిడల్ ప్రాంగణంలో జరిగిన మానాడులో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కి బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, తమిళనాడు అబ్జర్వర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, బీజేపీ తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి, రాష్ట్ర నాయకుడు, అమర్ ప్రసాద్ రెడ్డి , మధురై జిల్లా అధ్యక్షులు మారి చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ

## పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించండి..

# మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ



**హైదరాబాద్ :** గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేసారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారు. ఇదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ కింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. 1. గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలి. 2. చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. 3. "అభయహస్తం" మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలి. 4. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలి.

5. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వారికి వేతనాలు చెల్లించాలి. 6. గతేడాది నవంబర్ లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయం. వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలి.


## బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి




**చర్లపల్లి, జూన్ 22 :** నిబద్ధత కలిగిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డిని కొల్పోవడం బాధకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ కృష్ణారెడ్డినగర్, బంజార కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ బండారి రాజరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. రాజిరెడ్డి బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, డప్పు గిరిబాబు, పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆ జూనియర్ కళాశాల మూసివేత..

### రూ.8 కోట్లు అప్పు చేసి పారిపోయిన ప్రిన్సిపల్..!




**మంచిర్యాల** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో తీవ్ర ఆందోళన కలిగించే సంఘటన చోటు చేసుకుంది. మంచిర్యాల పట్టణంలోని ప్రముఖ జూనియర్ కాలేజీ చైర్మన్ , కోట్లాది రూపాయల అప్పుల కుంపటిని రాజేసి రాత్రికి రాత్రే అదృశ్యమయ్యాడు. సుమారు రూ. 8 కోట్ల మేర రుణాలను వివిధ వ్యక్తుల నుంచి సేకరించి, కాలేజీ కార్యకలాపాలను హఠాత్తుగా నిలిపివేసి, కుటుంబంతో సహా పరారైనట్లు తెలుస్తోంది. దీని కారణంగా ఆ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి భవిష్యత్ ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. వీరితో పాటు.. అప్పులు ఇచ్చినవారు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. చైర్మన్ పరారైన తర్వాత.. కాలేజీ భవనాన్ని కూడా మధ్యవర్తుల సాయంతో రహస్యంగా విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థుల సర్టిఫికెట్లను తిరిగి ఇచ్చేందుకు కొందరు ఏజెంట్లను వారి ఇళ్లకు పంపించి, దానికి ప్రతిఫలంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు కూడా సమాచారం. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, ఆ ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. కాలేజీ చైర్మన్ ఆచూకీని తెలుసుకోవడంతో పాటు, అతని ఆర్థిక లావాదేవీలు, అప్పుల వివరాలు, ఆందోళనలో మునిగిపోయారు. చైర్మన్ పరారైన తర్వాత.. కాలేజీ భవనాన్ని కూడా మధ్యవర్తుల సాయంతో రహస్యంగా విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థుల సర్టిఫికెట్లను తిరిగి ఇచ్చేందుకు కొందరు ఏజెంట్లను వారి ఇళ్లకు పంపించి, దానికి ప్రతిఫలంగా ఆస్తుల విక్రయాలపై పోలీసులు లోతుగా దృష్టి సారించారు. లినేటి నుంచి తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు.. ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ.. ఈ ఘటనతో తమ పిల్లల భవిష్యత్తు ఏం అవుతుందోనని ఆందోళన చెందుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. వారి సర్టిఫికెట్లు తిరిగి రాబట్టడం, వాటిని ఉపయోగించి ఇతర కళాశాలల్లో ప్రవేశాలు కల్పించడం కోసం విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఇన్-ఛార్జ్ డిఐఈఓ (జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్) అంజయ్య నాలుగు రోజుల క్రితం కాలేజీ భవనానికి నోటీసులు అంటించి, ఇంటర్ బోర్డుకు నివేదిక పంపినట్లు తెలిపారు.

## ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులపై హామీలను అమలు చేయాలి : టీఎస్ యూటీఎఫ్

**మధిర, జూన్ 22:** ప్రతి సంవత్సరం బదిలీలు, పదోన్నతులు సకాలంలో నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచాలని ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి అన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ మధిర మండల అధ్యక్షుడు బండారు నాగరాజు అధ్యక్షతన ప్రాంతీయ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల కాలంలో సామాజిక స్పృహతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేశామన్నారు. ఈ కుబేర్ పెండింగ్ బిల్లులను తక్షణమే జమ చేయాలని కోరారు. విద్యా యాత్ర జీపు జాతా పేరుతో బడిబాట నిర్వహించటం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం లక్ష మంది విద్యార్థులు అదనంగా చేరటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వం విద్యారంగం బలోపేతం



దిశగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయ సంకల్పించడం కార్యాలయంలో ఆనందకరం అన్నారు. సంఘ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఈ విషయమై ఇచ్చిన ప్రాతినిధ్యాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కన్వీనర్ ఏ వినోద రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారి బైర్ల చెన్నయ్య, మండల కార్యదర్శులు యం.డి రఫీ, %+దీమా% రాణి, డి కవిత, మల్లా రాజు, షేక్ లాల్ అహ్మద్, వి కొండలరావు, కె ఆదాము, ఎల్.నాగేశ్వరరావు, పి రాంబాబు, ఎన్ గోపీచంద్, చేదే రాణి, జి భూలక్ష్మి, ఎస్ కృష్ణ ఆంజనేయులు తదితరులున్నారు.

# ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం

**అమరావతి, జూన్ 22:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని రెంటపాళ్ల పర్యటన వెళ్లే క్రమంలో ఆయన కారు కింద వృద్ధుడు సింగయ్య పడిన దృశ్యాల తాలుకు వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్ల సమావేశంలో స్పందించారు. వైఎస్ జగన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయన్నారు. ఈ ఘటన ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని తెలిపారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి సైతం లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? అంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. వంద మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి వైఎస్ జగన్ చేతులూపడం ఏమిటంటూ మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. బెట్టింగ్‌లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరిని బలి ఇస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం? అంటూ వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? అంటూ వైఎస్ జగన్‌ను ఆమె నిలదీశారు. ప్రజల ప్రాణాల మీద



శవ రాజకీయాలు చేస్తారా? అంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్ట్‌లు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు. ఈ అంశంపై కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది.. ఏం చర్యలు తీసుకొంటున్నారంటూ వారికి వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు.

# కొత్త సంప్రదాయాలతో భక్తులకు ఇబ్బంది కలిగించ వద్దు : మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


**హైదరాబాద్ :** కొత్త సంప్రదాయాలకు తెరతీసి భక్తులను ఇబ్బందులకు గురి చేయొద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం లో కళ్యాణం సందర్భంగా అమ్మవారికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాలను పద్మశాలి సంఘం జయరాజ్ ఆధ్వర్యంలో మగ్గం పై తయారు చేసే పనులను ప్రారంభించారు. వస్త్రాల తయారీ కి ముందుకొచ్చిన వారిని ఆయన అభినందించారు. ముందుగా ఎల్లమ్మ అమ్మవారిని, పోచమ్మ అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సదర్భంగా జులై 1 వ తేదీన నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లపై దేవాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి కళ్యాణం లో పాల్గొనే దంపతులకు ఇచ్చే టికెట్లను తగ్గిస్తున్నారని, దాతలకు ఇచ్చే పాస్ లను తగ్గిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులను ఈ విషయమై ప్రశ్నించారు. కొత్త విధానాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని, పాత పద్ధతులనే అవలంభించాలని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అమ్మవారిపై భక్తి తో ఆలయ అభివృద్ధి లో భాగస్వాములుగా ఉన్న దాతలను అవమానిస్తారా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత



ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని, అమ్మవారి వద్దకు వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు. అమ్మవారి కళ్యాణానికి వచ్చే వారి సంఖ్య కూడా ప్రతి ఏటా పెరుగుతుందని తెలిపారు. లక్షలాదిగా వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి కోటి రూపాయల విరాళం అందజేయడం పట్ల ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ కి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆ నిధులను ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి వచ్చే వడ్డీ తో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆలయ అధికారులకు సూచించారు. లిఅమ్మవారికి బంగారు బోనంలిబల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి జులై 2 వ తేదీన పాత బస్తీకి చెందిన ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో బంగారు బోనం సమర్పిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సుమారు 500 మంది వివిధ దేవాలయాలకు చెందిన కమిటీ ప్రతినిధులు అమ్మవారికి బోనం సమర్పించే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈ ఓ మహేందర్ గౌడ్, సూపరింటెండెంట్ హైమవతి, బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, బలరాం, శ్రీనివాస్ గౌడ్, వనం శ్రీనివాస్, రాజేష్ ముదిరాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు

**హైదరాబాద్; :** బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, పోరాటం కూడా చేస్తున్నారని కొనియాడారు. బీసీల కోసం అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీలు కూడా కవితకు మద్దతివ్వడంతో పాటు ఆమె పోరాటానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వంబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని కృష్ణయ్య మండిపడ్డారు. బీసీలకు 75 ఏళ్లుగా అన్యాయం



జరుగుతోందని, వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని కమిట్మెంట్‌తో పోరాటం చేయకపోతే చాలా ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గుతాయని చెప్పారు. బీసీ కాకపోయినా కవిత మన కోసం పోరాటం ప్రారంభించారని, కేవలం మన కోసం పులి మీద స్వారీకి సిద్ధమయ్యారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఆమె చేసే పోరాటాన్ని ఎవరూ తప్పుపట్టొద్దని కోరారు. అందరం ఐక్యంగా ఉద్యమం చేస్తేనే.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగి వస్తాయని చెప్పారు. జూలై 17న జరిగే జాగృతి రైల్ రోకోకు కచ్చితంగా మద్దతు ఇస్తామని ఎమ్మెల్సీ కవితకు ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు

# ఎమ్మెల్సీ కవితకు ఎంపీ ఆర్.కృష్ణయ్య మద్దతు

**హైదరాబాద్ :** బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, పోరాటం కూడా చేస్తున్నారని కొనియాడారు. బీసీల కోసం అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీలు కూడా కవితకు మద్దతివ్వడంతో పాటు ఆమె పోరాటానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వంబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని కృష్ణయ్య మండిపడ్డారు. బీసీలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని కమిట్మెంట్‌తో పోరాటం చేయకపోతే చాలా ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గుతాయని చెప్పారు. బీసీ కాకపోయినా కవిత మన కోసం పోరాటం ప్రారంభించారని, కేవలం మన కోసం పులి మీద స్వారీకి



సిద్ధమయ్యారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఆమె చేసే పోరాటాన్ని ఎవరూ తప్పుపట్టొద్దని కోరారు..బీసీలు కూడా కవితకు మద్దతివ్వడంతో పాటు ఆమె పోరాటానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వంబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని కృష్ణయ్య మండిపడ్డారు. అందరం ఐక్యంగా ఉద్యమం చేస్తేనే.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగి వస్తాయని చెప్పారు. జూలై 17న జరిగే జాగృతి రైల్ రోకోకు కచ్చితంగా మద్దతు ఇస్తామని ఎమ్మెల్సీ కవితకు ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు

## జూరాల ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద..
# అధికారులు అప్రమత్తం !



**ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్** వద్ద వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రాజెక్ట్ నీటి మట్టం ప్రస్తుతం 317.800 మీటర్లు (1,042.651 అడుగులు)గా నమోదై ఉంది. ఇది పూర్తిస్థాయి రిజర్వాయర్ మట్టమైన 318.516 మీటర్లకు అత్యంత సమీపంలో ఉంది. దీంతో ప్రాజెక్ట్ భద్రతకు సంబంధించి అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.ప్రాజెక్టు మొత్తం నిల్వ సామర్థ్యం 9.657 టిఎంసీలు కాగా, ప్రస్తుతం 8.222 టిఎంసీల నిల్వ ఉంది.ప్రస్తుతం ప్రాజెక్ట్‌కు 72,000 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. దీనిని నియంత్రించేందుకు అధికారులు 5 గేట్ల ద్వారా 20,070 క్యూసెక్కులు, పవర్‌హౌస్ ద్వారా 36,415 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అదనంగా, 44 క్యూసెక్కులు ఆవిరైపోతున్నాయి.నీటి వినియోగ పరంగా, కోయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, కుడి ప్రధాన కాలువ ద్వారా 485 క్యూసెక్కులు తీసుకుంటున్నారు. మొత్తంగా 57,329 క్యూసెక్కుల నీరు జూరాల ప్రాజెక్ట్ నుంచి విడుదలవుతోంది.ఈ వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు ప్రాజెక్ట్ భద్రతను పర్యవేక్షిస్తూ, వరదనీటిని నియంత్రితంగా విడుదల చేస్తున్నారు. వర్షాలు కొనసాగితే మిగతా లిఫ్ట్ ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటి వినియోగం పెరగే అవకాశముంది. ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం,లోతట్టు ప్రాంతాలకున్న ప్రజలను అప్రమత్తం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.

# ఒకేసారి 3 నెలల రేషన్
## తెలంగాణ ప్రభుత్వం ఎదుట డీలర్ల కొత్త డిమాండ్




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకానికి లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. రేషన్ దుకాణాల వద్ద భారీ సంఖ్యలో ప్రజలు క్యూ కడుతున్నారు. ఇక కేంద్రం సూచనలతో మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తుండటంతో.. ఈ నెల 1వ తేదీ నుంచీ ప్రజలు రేషన్ కోసం బారులు తీరుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రేషన్ దుకాణాల వద్ద గంటల తరబడి నిలబడి రేషన్ తీసుకోవాల్సి వస్తోందని లబ్ధిదారులు చెబుతున్నారు.మూడు జిల్లాల పరిధిలో (హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి) ప్రభుత్వం దుకాణాలకు కేటాయించిన కార్డుల కన్నా ఎక్కువ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చిన కుటుంబాలు, సొంత గ్రామాల్లో రేషన్ కార్డులు ఉన్నప్పటికీ రాజధాని నగరంలోనే రేషన్ తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న కార్డుల సంఖ్య కన్నా నెలకు 1.25 లక్షల కార్డులకు అదనంగా బియ్యం పంపిణీ చేయాల్సి వస్తోంది. ఈ కారణంగా రేషన్ డీలర్లకు అదనపు భారంతో పాటు పనిగంటలు గణనీయంగా పెరుగుతున్నాయి. డీలర్లు రెండు దఫాలుగా రేషన్ కోటాను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.పట్టణాల్లో నెల పొడవునా రేషన్ దుకాణాలు జనంతో సందడిగా మారగా.. గ్రామాల్లో మాత్రం వారం రోజుల్లోనే సన్నబియ్యం పంపిణీ పూర్తవుతోంది. గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన కార్డుల్లో 25 శాతం వరకు పట్టణాల్లోనే బియ్యం తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల శాఖ గుర్తించింది. ముఖ్యంగా ఉప్పల్, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, హయత్‌నగర్, రాజేంద్రనగర్, కూకట్‌పల్లి, మలక్‌పేట, అంబర్‌పేట, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని దుకాణాల్లో వలస కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో ఈ ప్రాంతాలకు చెందిన డీలర్లకు రైస్ కోటా ఎక్కువ కేటాయిస్తున్నారు.పెరుగుతున్న కార్డుల సంఖ్యకు అనుగుణంగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పట్టణాల్లో గతంలో ఒక్కో డీలర్‌కు 1200 కార్డులు కేటాయించగా.. ఆన్‌లైన్ విధానం వచ్చాక 1500 కార్డులకు పైగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో డీలర్ల తొలగింపు కారణంగా.. పక్క డీలర్లకే బాధ్యతలు అప్పగించారు. దీంతో ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్లకు అదనపు భారంతో పాటు, సహాయకులను నియమించుకోవడంతో ఆర్థిక భారం కూడా పెరుగుతోంది. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి, రేషన్ పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాలని డీలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి





**చర్లపల్లి, జూన్ 22 :** నిబద్ధత కలిగిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డిని కొల్పోవడం బాధకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ కృష్ణారెడ్డినగర్, బంజార కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ బండారి రాజరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. రాజిరెడ్డి బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, డప్పు గిరిబాబు, పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి తక్కువ ధరకు కొనుగోలు..
### మా భూములు మాకు ఇప్పించాలని రైతుల ధర్నా




**నందిగామ, జూన్ 22 :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగుర్ రెవెన్యూ పరిధిలో 2003 సంవత్సరంలో టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేస్తామని చుట్టుపక్కల గ్రామాల రైతుల నుండి సుమారు 140 ఎకరాల పట్టా భూములను కొంత మంది వ్యక్తులు కొనుగోలు చేశారు. భూమి కొనుగోలు సమయంలో టెక్స్ టైల్స్ పార్క్ నిర్వాహకులు పార్కు ఏర్పాటు చేసి రైతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మించి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు.అయితే ఇప్పటివరకు పార్కు ఏర్పాటు చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా టెక్స్ టైల్స్ పార్క్ నిర్వాహకులు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ నందిగామ మండలం చేగూరు రైతుల నుండి సుమారు 140 ఎకరాల భూమి కొనుగోలు చేసి టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పార్క్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంతోనే భూములు ఇచ్చామని ఉద్యోగాలు ఇవ్వకుండా భూములు అమ్ముకొనేందుకు పార్క్ నిర్వాహకులు ప్రయత్నం చేస్తున్నారని, పార్క్ ఏర్పాటు చేయకుండా ఉద్యోగులు ఇవ్వకుండా భూములు అమ్ముతాం అంటే ఊరుకునేది లేదని, తమ భూములు తమకు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. తమ భూములు తమకు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేసి ఆమరణ నిరాహార దీక్ష కూడా చేశామని, ప్రభుత్వం స్పందించి రైతుల భూములు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు..

## శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిర్మూలనే ధ్యేయం : సీఐ శశిధర్ రెడ్డి



**మందమర్రి, జూన్ 22 :** పౌరుల రక్షణ, భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో ఆదివారం తెల్లవారుజామున మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్వీ టెంపుల్ ఏరియాలో సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు కాలనీలోని అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏరియాకు కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించడంతోపాటు,సరైన ధ్రువపత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలను, 4 త్రిచక్ర వాహనాలను (ఆటోలు) సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని అన్నారు. కాలనీలో అపరిచితులు, నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు రహస్యంగా సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా త్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఒక మహిళ ఇంటిపై దాడి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్న 8 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నామని, ఆమెపై కేసు నమోదు చేశామని సీఐ వెల్లడించారు.

## బసవతారకం ఆస్పత్రి 25వ వార్షికోత్సవం.. పాల్గొన్న మంత్రి, గవర్నర్




**హైదరాబాద్ :** ఆస్పత్రిని స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి లో 25వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర గవర్నర్ ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా బసవతారకం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, మేనేజ్‌మెంట్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో మరణించిన ఎన్‌టీఆర్ సతీమణి బసవతారకం పేరు మీద 25 ఏళ్ల క్రితం ఏర్పాటైన ఈ ఆస్పత్రి.. ఇప్పటివరకు లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందించిందని గుర్తుచేశారు.ఎన్టీఆర్ ఐకానిక్ లీడరని, లెజెండరీ యాక్టరని మంత్రి కొనియాడారు. సినిమా, సామాజిక సేవల్లో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి అని మంత్రి దామోదర అన్నారు. నాటి ఆయన విజనే నేటి ఈ హాస్పిటల్ అని వ్యాఖ్యానించారు. ఈ ఆస్పత్రి లక్షలాది మంది పేద రోగులకు జీవితంపై ఆశ, నమ్మకం కలిగిస్తోందని మెచ్చుకున్నారు. క్యాన్సర్ సమస్య దేశవ్యాప్తంగా పెరుగుతోందని, తెలంగాణలో ప్రతి ఏటా 50 నుంచి 55 వేల మంది కొత్తగా క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను ప్రారంభించబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. త్వరలోనే వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నొస్టిక్, డే కేర్ కీమోథెరపి, పాలియేటివ్ కేర్ వంటి సేవలన్నీ ఈ సెంటర్లలో అందిస్తామని అన్నారు.

## బీఆర్ఎస్ రప్పా రప్పా డైలాగులు.. కాంగ్రెస్ ఎంపీ స్ట్రాంగ్ వార్నింగ్




**హైదరాబాద్:** పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలంటూ జిన్నారంలో బీఆర్ఎస్ (%దీ=ూ%) ఆధ్వర్యంలో రైతులు నిన్న(శనివారం) ధర్నా చేశారు. ఈ ధర్నాలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మానిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ శ్రేణులు కొంతమంది రప్పా.. రప్పా ప్లకార్డులు ప్రదర్శించారు. 2028లో రప్పా..రప్పా 3.0 లోడింగ్ అంటూ ప్లకార్డులతో గులాబీ శ్రేణులు నినాదాలు చేశారు. అయితే రప్పా రప్పా డైలాగులపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, ఎంపీ మల్లు రవి స్పందించారు.సినిమా డైలాగులు రాజకీయాల్లో చెల్లవని అన్నారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ డైలాగులు వినడానికి బాగుంటాయి... కానీ రాజకీయాల్లో చెల్లవని హెచ్చరించారు. రాజుల కాలంలో రప్పా రప్పా ఆడించేది ఉండేదని అన్నారు. ఇప్పుడు ఉన్నది ప్రజాస్వామ్యమని... ఇక్కడ రప్పా రప్పా అంటే చెల్లదని వార్నింగ్ ఇచ్చారు. వ్యక్తిగత కక్షలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని అన్నారు మల్లు రవి బీఆర్ఎస్ పరిస్థితి లోకల్ బాడీ ఎన్నికల్లో తేలుతుందని మల్లు రవి చెప్పారు. బీఆర్ఎస్ వంటి పార్టీలకు కాంగ్రెస్ భయపడదని హెచ్చరించారు. వరంగల్ డైలాగులు రాజకీయాల్లోజిల్లాకు సంబంధించిన అంశం తన దృష్టికి వచ్చిందని అన్నారు. టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌లను అడిగి సమస్య తెలుసుకుంటానని చెప్పారు. ఆ సమస్యలను తెలుసుకొని పార్టీ లైన్ ప్రకారం ముందుకు వెళ్తానని తెలిపారు. వరంగల్, గజ్వేల్ రెండు ప్రాంతాల నుంచి హై కమాండ్‌కి ఫిర్యాదులు వచ్చాయని... వాటిపై పరిశీలన చేస్తామని మల్లు రవి పేర్కొన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తల రప్పా.. రప్పా ప్లకార్డులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా సంక్షేమం అమలు చేస్తున్నందుకా రప్పా.. రప్పా అని ప్రశ్నించారు. రైతు భరోసా నిధులు వేస్తున్నందుకా రప్పా.. రప్పా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం



**అమరావతి, జూన్ 22:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి సమీపంలోని రెంటపాళ్ల పర్యటన వెళ్లే క్రమంలో ఆయన కారు కింద వృద్ధుడు సింగయ్య పడిన దృశ్యాల తాలుకు వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్ల సమావేశంలో స్పందించారు. వైఎస్ జగన్ రెడ్డి వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయన్నారు. ఈ ఘటన ఒళ్లు గగుర్పొడిచేలా ఉందని తెలిపారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి సైతం లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? అంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. వంద మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి వైఎస్ జగన్ చేతులూపడం ఏమిటంటూ మండిపడ్డారు.ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారంటూ వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. బెట్టింగ్‌లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి ఇద్దరిని బలి ఇస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం? అంటూ వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా? అంటూ వైఎస్ జగన్‌ను ఆమె నిలదీశారు. ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా? అంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు.కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా? అన్నారు. ఇది పూర్తిగా వైఎస్ జగన్ బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్‌తోపాటు వంద మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాల్సి ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పర్మిషన్‌కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారని సందేహం వ్యక్తం చేశారు. వారు ఎందుకు ప్రేక్షక పాత్ర వహించారని ప్రశ్నించారు.ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఎందుకు నిద్రపుచ్చారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే.. ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? అంటూ ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌస్ అరెస్టులు చేస్తారన్నారన్నారు. అలాగే తమ పార్టీ చేసే దీక్షలను భగ్నం చేస్తారని.. ఆ క్రమంలో ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారని వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు వైఎస్ జగన్ ఏం సమాధానం ఇస్తారన్నారు. ఈ అంశంపై కూటమి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది.. ఏం చర్యలు తీసుకొంటున్నా రంటూ వారికి వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు.

# 6 నుంచి ఇంద్రకీలాద్రిపై వారాహి నవరాత్రులు



**విజయవాడ.:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో వారాహి నవరాత్రులు నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరి దేవస్థానంలో ఈ నెల 26 వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకూ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు.అలాగే ఆషాడ మాస సారె సమర్పణ ఉత్సవాలు కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహా మండపంలోని ఆరవంతస్తులో అమ్మవారి ఉత్సవం మూర్తిని ప్రతిష్టించి పూజాభిషేకాలు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆషాడ సారె సమర్పణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని.. ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకల నుంచి కూడా దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు.మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్టించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శన అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు.ఈవోతో ఆలయ వైదిక కమిటీ భేటీఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లపై ఈవోతో ఆలయ వైదిక కమిటీ, అర్చకులు భేటీ అయ్యారు. వారాహి అమ్మవారి నవరాత్రులు, ఆషాడం మాస సారె సమర్పణ ఏర్పాట్లపై ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈవో శీనా నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ అధికారులకు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలు ఇచ్చారు. జూన్ 26 నుంచి జూలై 24 వరకు ఆషాఢ మాసోత్సవాలు, జూన్ 26 నుంచి జూలై 4 వరకు వారాహి నవ రాత్రులు, జూలై 8 నుంచి 10వ తేదీ వరకు శాకంబరీదేవి ఉత్సవాలు జరగనున్నాయి.

# బిజెపిలోకి కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ



**కర్నూలు బ్యూరో,** ..కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, డిసిసి మాజీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ బిజెపిలో చేరారు. ఈ మేరకు ఆయనఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు బిజెపిలో చేరడం విశేషం. పరిగెలకు పురంధేశ్వరి పార్టీ కండువా కప్పి, సాధరంగా ఆహ్వానించారు.ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవడం గమనార్హం. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉంటూ కోట్ల వర్గీయుడిగా మురళీకృష్ణ గుర్తింపు పొందారు. వారి చొరవతో గతంలో కోడుమూరు నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కనుమరుగు అవడంతో ఆ తర్వాత కొన్ని రోజులు మురళీకృష్ణ తటస్థంగా ఉంటూ వచ్చారు.అనంతరం వైసీపీలో చేరారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనకు టీటీడీ బోర్డు మెంబర్ గా పదవి కట్టబెట్టారు. ఈ క్రమంలో వైసిపి నుంచి కోడుమూరు టికెట్ ను ఆశించారు. అయితే టికెట్ మరొకరికి కట్టడంతో.. తిరిగి మురళీకృష్ణ కాంగ్రెస్ లో చేరారు. డిసిసి అధ్యక్షులుగా ఆయన కొనసాగుతున్న క్రమంలో కొన్ని సొంత నిర్ణయాలతో డిసిసి అధ్యక్ష పదవిని కోల్పోయారు. ప్రస్తుతం ఆయన బిజెపి కండువా కప్పుకోవడం చర్చ నియాంశంగా మారింది.

TO-DAY TELANGANA

# ట్రంప్‌ను నోబెల్ పురస్కారానికి సిఫారసు చేసిన పాక్..
# తీవ్రస్థాయిలో స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ



**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎస్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు. ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు. గాజాలో జాతి విధ్వంసం జరుగుతోందని.. అమెరికా దాని గురించి ఆందోళన చెందడం లేదని.. ఇజ్రాయెల్ ప్రభుత్వ నేరాలను దాచడమే అమెరికా విధానమన్నారు. గాజాలో జరుగుతున్నది జాతి విధ్వంసం గురించి ఎవరూ మాట్లాడడం లేదని.. ఇజ్రాయెల్‌లో ఎన్ని అణు నిల్వలు ఉన్నాయో ఎవరూ ఎందుకు అడగడం లేదు? ప్రశ్నించారు. అమెరికా ఇక్కడితోనే ఆగదని.. తన మాటలను గుర్తించాలన్నారు. రాబోయే ఐదు పదేళ్లలో ఇరాన్ సైతం ఇదే చేస్తుందని.. ఇతర దేశాలు సహాయం అందిస్తాయన్నారు. అణుబాంబులు, అణ్వాయుధాలు కలిగి ఉండడం ఇజ్రాయెల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక నిరోధకమని ఇప్పుడు గ్రహించిందని.. అంతర్జాతీయ చట్టాన్ని, యూఎన్ చార్టర్‌ను ఉల్లంఘించే అమెరికా ఈ ఏకపక్ష బాంబు దాడిని భారత ప్రభుత్వం ఖండిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు.

## వానలు కురవాలి..వాన దేవుడా..
## చిన్నారుల కప్పతల్లి ఆట



**రాయపోల్, జూన్ 22 :** జూన్ చివరివారం వచ్చినా చినుకు జాడ లేకపోవడంతో రైతన్న ఎదురుచూపులు తప్పడం లేదు. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ వరుణ దేవుడు కరుణించాలని.. వర్షాలు కురువాలని కోరుకుంటున్నారు. గ్రామాల్లో చిన్నారులు వానాలు పడాలని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా రోకలికి కట్టిన వస్త్రంతో కప్పను ఉంచి ఇల్లిల్లూ తిరుగగా మహిళలు బిందెలతో నీళ్లు తెచ్చి కప్పతల్లి తడిసేలా నీళ్లు పోయడంతోపాటు చిన్నారులపై నీళు పోశారు.ఈ సందర్భంగా చిన్నారులు వాన దేవుడో వానదేవుడు.. వానలు కురవాలి.. వాన దేవుడా అంటూ పాటలు పాడారు. కప్పతల్లికి నీళ్లు పోస్తే వానదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడని చిన్నారులు కప్పతల్లి ఆటలతోనైనా వర్షాలు పడాలని, పంటలు పండాలని సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులు కప్పతల్లి ఆటలు ఆడటం కనిపించింది.విత్తనాలు వేసి నెల రోజులు గడుస్తున్నా వర్షాల జాడ లేకపోవడంతో గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆటలు, చిన్నారులు కప్పతల్లి ఆటలు. గ్రామాల్లో బొడ్రాయి పండుగలు చేస్తున్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని రైతులు నిత్యం ఆకాశం వంక చూస్తున్నారు. ఇకనైనా వరుణదేవుడు కరుణించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఫోర్డ్డో అణుకేంద్రాన్ని ఇరాన్ తరలించిందా..?
## ఉపగ్రహా చిత్రాలు ఏం చెబుతున్నాయంటే..?



**ఇరాన్** మూడు అణుకేంద్రాలపై అమెరికా బీ-2 స్టెల్త్ బాంబర్లతో దాడులకు చేసింది. ఇందులో కీలకమైన ఫోర్డ్డో అణుకేంద్రం ఒకటి. దీనిపై సైతం అమెరికా బంకర్ బస్టర్ బాంబులు ప్రయోగించింది. అయితే, అగ్రరాజ్యం దాడులను ముందే పసిగట్టిన ఇరాన్ ఫోర్డ్డో అణుకేంద్రం నుంచి అవసరమైన కీలకమైన సామగ్రిని రహస్య స్థావరానికి తరలించినట్లుగా సమాచారం. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 19, 20 తేదీలకు సంబంధించిన హైల్యాషన్ ఉపగ్రహ చిత్రాలు బయటకు వచ్చాయి. ఈ చిత్రాల్లో ఫోర్డ్డో అణుకేంద్రానికి సమీపంలో భారీ ట్రక్కుల కదలిక ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. జూన్ 19న ఫోర్డ్డో అణు కేంద్రం సమీపంలో దాదాపు 16 కార్గో ట్రక్కులు బారులు తీరి కనిపించాయి.అలాగే, జూన్ 20న కూడా ఇలాంటి దృశ్యమే కనిపించింది. దాంతో కీలమైన పరికరాలను తరలించినట్లుగా అనుమానిస్తున్నారు. ఇరాన్ అణుకేంద్రానికి సంబంధించిన సామగ్రినంతా విజయవంతంగా తరలించిందా ? తరలిస్తుండగానే అమెరికా దాడులు చేసిందా? అన్నది స్పష్టంగా తెలియరాలేదు. అమెరికా బంకర్ బస్టర్ బాంబులతో అణుకేంద్రాన్ని నాశనం చేసింది. ఫోర్డ్డో అణు కేంద్రం భూగర్భంలో నిర్మించగా.. సాధారణ మిస్సైల్స్‌తో నాశనం చేయడం అసాధ్యం. ఇజ్రాయెల్ సైతం ఇంతకు ముందుకు దాడులు చేసి.. పెద్దగా ప్రభావం కనిపించలేదు. తాజాగా అమెరికా ప్రత్యేకమైన బీ-2 స్టెల్త్ బాంబర్ నుంచి బంకర్ బస్టర్ బాంబులతో దాడులకు పాల్పడింది. సొరంగాలు, బంకర్లను నాశనం చేసేందుకు ఈ బంకర్ బాంబులను ఉపయోగిస్తారు.ఫోర్డ్డో అణు కేంద్రంపై అమెరికా 30వేల పౌండ్ల బరువున్న ఆరు బంకర్ బస్టర్ బాంబులను అమెరికా ప్రయోగించిందని.. దాంతో భారీగా నష్టం కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఫోర్డ్డో అణుకేంద్రం ధ్వంసమైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దాడులపై ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌లో శాంతి మార్గంలో పయనించేందుకు ఇంకా సమయం ఉందని.. అది యుద్ధాన్ని ఆపాల్సి ఉందన్నారు. ఇరాన్ ఇప్పుడు దాడి చేస్తే.. తాము సైతం దాడులు చేస్తామన్నారు. శాంతి లేకపోతే, విధ్వంసం ఉంటుందని.. అన్ని లక్ష్యాలపై ఇంకా దాడి జరగలేదన్నారు. త్వరలోనే శాంతి నెలకొనకపోతే ఇతర లక్ష్యాలపై ఖచ్చితత్వం.. వేగం, నైపుణ్యంతో దాడి హెచ్చరించారు.

# తల్లితో వివాహేతర బంధం.. ప్రియురాలి అల్లుడిని హత్య చేసిన బ్యాంకు మేనేజర్




**గద్వాల :** ఏపీలోని కర్నూల్ పట్టణంలో తిరుమలరావు అనే బ్యాంకు మేనేజర్ దారుణానికి ఒడిగట్టాడు. గద్వాల పట్టణంలోని రాజావీధి నగర్‌కు చెందిన ప్రవేటు సర్వేయర్ గంట తేజేశ్వర్ (32) ను దారుణంగా హత్య చేశాడు. బ్యాంకు మేనేజర్ ప్రియురాలి బిడ్డను తేజేశ్వర్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో తేజేశ్వర్ హత్య జరిగింది.తిరుమలరావు కర్నూలులోని ఓ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆ బ్యాంకులో చిరుద్యోగి అయిన, కల్లూరుకు చెందిన మహిళతో అతడికి అక్రమ సంబంధం కొనసాగుతోంది. ఈ క్రమంలో గద్వాలకు చెందిన గంట తేజేశ్వర్.. సదరు మహిళ కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే ఈ పెళ్లి అమ్మాయి తల్లికిగానీ, ఆమె ప్రియుడైన బ్యాంకు మేనేజర్‌గానీ నచ్చలేదు.దాంతో గంట తేజేశ్వర్‌ను ఎలాగైనా హతమార్చాలని ఇద్దరూ కుట్రపన్నారు. అతడు ప్రైవేట్ సర్వేయర్ కావడంతో భూమి సర్వే పేరుతో రప్పించి హత్య చేయాలని పథకం వేశారు. అనుకున్న ప్రకారం కర్నూలులో తేజశ్వర్‌కు పరిచయం ఉన్నవారితో ఫోన్ చేయించి, ల్యాండ్ సర్వే పేరు చెప్పి రమ్మన్నారు. నమ్మి వచ్చిన తేజేశ్వర్‌ను బ్యాంకు మేనేజర్ హత్యచేశాడు.ఐదు రోజులైనా తేజేశ్వర్ జాడ కనిపించకపోవడంతో అతని అన్న తేజవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో తేజేశ్వర్ తప్పిపోయినట్లు కేసు నమోదైంది. గద్వాల ఎస్పీ ప్రత్యేక బృందంతో ముమ్మరంగా దర్యాప్తు చేశారు. శనివారం రాత్రి గద్వాల పోలీసులు కర్నూలుకు వచ్చి కర్నూలు 3 టౌన్ సీఐ శేషయ్య సహకారంతో విచారించారు.ఈ క్రమంలో పాణ్యం సమీపంలోని పిన్నాపురం చెరువు దగ్గరలో తేజేశ్వర్ మృతదేహాన్ని పోలీసులు మొబైల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గుర్తించారు. పాణ్యం పోలీసుల సహాయంతో ఆ మృతదేహాన్ని వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యలో బ్యాంకు మేనేజర్‌తోపాటు మరికొందరి హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని గద్వాల ఎస్పై కళ్యాణ్ చెప్పారు.

## వైఎస్సార్ కృష్ణాని దోచుకెళ్లాడు.. చంద్రబాబు
## గోదావరిని దోచుకుంటున్నాడు : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట :** బనకచర్ల ప్రాజెక్టుకు వత్తాసు పలికిన రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రూపంలో మరోసారి తెలంగాణ జలదోపిడికి గురవుతుంది. గతంలో రాజశేఖర్ రెడ్డి కృష్ణాని దోచుకపోతే.. నేడు చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలే. ఆ రెండిటి కలయికలో పుట్టిన హైబ్రిడ్ కలుపు మొక్క రేవంత్ రెడ్డి. అటువంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టకరం అని మండిపడ్డారు.ఉన్న తెలంగాణను ఉడగొట్టి ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీ. ఆనాడు వందలాది మందిని బలిగోన్నది కూడా కాంగ్రెస్ పార్టీనే. కేసీఆర్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో ఆనాడు అడ్డుపడ్డది చంద్రబాబు. తెలంగాణలో వలసలు, కరువు కాటకాలు, ఆకలి చావులకు కారణమైంది టిడిపి, కాంగ్రెస్ పార్టీలే. తెలంగాణ ప్రజలు మళ్లీ కరవు కోరలో పడేలా రేవంత్ పాలన కొనసాగుతోందని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.నదులు ఎక్కడ ఉన్నాయో తెలియని రేవంత్.. ఇక్కడ దేనినైనా అమ్మడానికి వెనకాడట్లేదు. తన స్వార్థం కోసం ఎంతటి దుర్మార్గానికైనా దిగజారుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి. కృష్ణ ఎప్పుడో కృష్ణార్పణం.. ఆంధ్రార్పణం అయింది.. 350 టీఎంసీల ప్రాజెక్టును కట్టి రాజశేఖర్ రెడ్డి దుర్మార్గంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే ఆనాటి కాంగ్రెస్, టిడిపి నాయకులు నోరు మెదపలేదు. ఈనాడు గోదావరిని కూడా దోచుకుపోతుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి దోచుకుపోయినా స్పందించడా..? ఈ దారుణాన్ని బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సహించదు.. కేసీఆర్ మరో ఉద్యమం చేస్తే తప్ప తెలంగాణ జలదోపిడిని ఆపలేం అని జగదీశ్ రెడ్డి చెప్పారు.ఏడాదిన్నర పాలనలో ఒక్కరోజు కేసీఆర్ పెట్టిన సభతోనే కాంగ్రెస్ పార్టీలో వణుకు సాధనలో తెలంగాణ ప్రజల తిరుగుబాటును చరిత్ర ఏనాడో చూసింది. గొప్ప గొప్ప నియంతలే బాసుల మెడలు వంచే కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు. మోడీ, చంద్రబాబు, రేవంత్‌ల కుట్రలను తిప్పి కొట్టి తెలంగాణ హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ ముందుంటది. కేసీఆర్ ఉండగా తెలంగాణ ప్రజలకు నష్టం కలగనివ్వడు.. ప్రజలందరినీ ఐక్యం చేసి రాష్ట్ర సాధన ఉద్యమాన్ని నదుల్లో మనకున్న వాటాను కేసీఆర్ తప్పకుండా కాపాడుతాడు.. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మరో పోరాటానికి సిద్ధమైతది. అభివృద్ధిలో అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోతే తప్ప ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇక్కడనే పాతిపెడదామన్న కాళోజీ మాటలను తెలంగాణ నిజం తెలంగాణ ప్రజల పట్ల సోయున్న వాళ్ళెవరూ లేరు. కేసీఆర్‌ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు. 11 ఏళ్ల నుంచి ఈడీ, ఐటీ, ఏసీబీ, సిఐడిలు కేసీఆర్ పై డేగ కళ్ళు వేసుకొని చూసినయి. అందరి కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌ది. ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిపైనా మూడున్నర వేలకు పైగా కేసులు పెట్టింద్రు. ఎవరెన్ని కుట్రలతో కేసులు పెట్టినా భయపడేది లేదు. కేసీఆర్ నాయకత్వంలోప్రజలందరిచైతన్యంతోమరో ఉద్యమం తప్పదు అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

## ఇది నేరపూరిత ప్రవర్తన.. అగ్రరాజ్యానికి ఇరాన్ వార్నింగ్



**ఇరాన్** అణు కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు చేయడాన్ని ఆ దేశ విదేశాంగ మంత్రి సయీద్ అబ్బాస్ ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎన్ చార్టర్, అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం (%చీూ%) తీవ్రమైన ఉల్లంఘనగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్‌లో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూఎన్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న అమెరికా అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని నేరపూరిత చర్యలకు దిగిందని అబ్బాస్ ఆరోపించారు. 'ఈ ఉదయం జరిగిన సంఘటనలు దారుణమైనవి. ఇది అనంతమైన పరిణామాలను కలిగిస్తుంది. ఐక్యరాజ్య సమితిలోని ప్రతి సభ్యుడు ఈ అత్యంత ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన, నేరపూరిత ప్రవర్తన గురించి ఆందోళన చెందాలి' అన్నారు.ఈ విషయంపై దృష్టి సారించాలని అంతర్జాతీయ సమాచారానికి పిలుపునిచ్చారు. వాషింగ్టన్ తీసుకున్న ప్రమాదకరమైన, చట్టవిరుద్ధమైన చర్యలపై ఐక్యరాజ్యసమితిలోని ప్రతి సభ్యుడు ఆందోళన వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూఎస్ చార్టర్ నిబంధనలను ఉటంకిస్తూ.. ఇరాన్‌కు ఆత్మరక్షణ హక్కులు ఉన్నాయని తెలిపారు. వాటిని అమలు చేసుకునే స్వేచ్ఛ ఉందని ఇరాన్‌కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి చార్టర్ నిబంధనల ప్రకారం స్వీయ రక్షణలో చట్టబద్ధమైన ప్రతిస్పందనను అనుమతించే నిబంధనల ప్రకారం.. ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని.. ప్రయోజనాలను, ప్రజలను రక్షించుకునేందుకు ఉన్న అన్ని ఆప్షన్‌ను ఉపయోగించే హక్కు ఉందన్నారు. శనివారం అర్ధరాత్రి ఇరాన్‌లోని ఫోర్డ్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా దాడులకు దిగింది. ఇరాన్‌పై జరిగిన నీచమైన దాడులను, బలప్రయోగాన్ని ఖండించేందుకు ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ రాయబారి ఆదివారం భద్రతా మండలి సమావేశానికి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ చట్టం, యూఎన్ చార్టర్ ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్‌ను జవాబుదారీగా చేసేందుకు యూఎస్ అవసరమైనన్ని చర్యలు తీసుకోవాలని రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ కోరారు. జూన్ 13న ఇరాన్‌రక్షించుకునేందుకు ఉన్న అన్ని అణు స్థావరాలు, ఫెసిలిటీపై ఇజ్రాయెల్ చేసిన భారీ సైనిక దాడి తర్వాత జరిగిన రెచ్చగొట్టే, ముందస్తు ప్రణాళికతో కూడిన దురాక్రమణ చర్యలను ఇరాన్ తీవ్రంగా ఖండిస్తున్నది. అంతకు ముందు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. మూడు అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. అయితే, తాజాగా అమెరికా బీ-2 స్టెల్త్ బాంబర్ జెట్లతో దాడులు చేసింది. ఇరాన్‌లోని ఫోర్డ్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ధ్రువీకరించారు.

## బసవతారకం సిల్వర్ జూబ్లీ వేడుకలు.. బాలయ్య ఆసక్తికర కామెంట్స్



ఆదివారం రోజు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పైలాన్ ను ఆవిష్కరించారు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణ.. మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని డబ్బులు, లాభాల కోసం ఏర్పాటు చేసింది కాదని అన్నారు. వ్యక్తిగత నష్టం వలన కలిగిన ఆలోచన నుండి పుట్టిందని అన్నారు. నా తల్లి క్యాన్సర్‌తో చనిపోవడం వలన అందరికి క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతోనే నా తండ్రి ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 110 బెడ్స్‌తో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ ఈ రోజు స్టేట్ ఆఫ్ ఆర్ట్ పరికరాలతో దేశంలోనే అత్యున్నత ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు.అయితే ఈ ఆసుపత్రికి సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ బాలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఏపీలో కూడా సహకారం అందిస్తున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కూడా బాలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.. వెయ్యి బెడ్స్‌తో త్వరలో అమరావతిలో ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించిన ఆయన 300 బెడ్స్‌తో తొలి దశలో ఆసుపత్రిని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఎంతో మంది దాతలు మంచి సంకల్పంతో ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించారని బాలయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణతో పాటుగా.. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ చనిపోవడం వలన అందరికి క్యాన్సర్ చికిత్స అందించాలనే వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సమయంలో బాలయ్య.. తనకు దామోదర రాజ నరసింహ పేరుతో ఒక సినిమా చేయాలని ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రానికి దామోదర రాజనర్సింహ టైటిల్ కాకుండా దబిడి దిబిడి రాజనర్సింహ అని టైటిల్ పెట్టాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇక బాలకృష్ణ చేసిన సేవలకి గాను ఆయనకి పద్మ భూషణ్ అవార్డ్ వరించిన విషయం తెలిసిందే.

## ఒక్క బైక్‌పై 233 పెండింగ్ ఛలానాలు.. కంగుతిన్న ట్రాఫిక్ సీఐ.. ఆ బండి అమ్మినా అన్ని డబ్బులు రావు..!

**వరంగల్** సాధారణంగా టూ వీలర్ వాహనంపై బయటకు వెళ్లాలంటే వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు, వారి నియమాలు గుర్తుకొస్తాయి. ఆర్.సి. బుక్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, హెల్మెట్ వంటి నిబంధనలను పాటించకపోతే ఒక్కరికీ తెలుసు. ఒకటి రెండు ఛలాన్లు ఉన్నా రోడ్డుపై వెళ్లాలంటే భయపడి, జాగ్రత్తగా ఉంటారు. కానీ.. వరంగల్‌లో ఒక యువకుడు ట్రాఫిక్ పోలీసులనే ఆశ్చర్యపరిచాడు. అతను ఏకంగా 233 పెండింగ్ ఛలాన్లు , రూ.45,350 జరిమానా ఉండటం చూసి ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు.ఈ ఆశ్చర్యకరమైన సంఘటన కాజీపేట్‌లో జరిగింది. వాహన తనిఖీ చేస్తుండగా.. ఒక స్కూటీని ఆపి తనిఖీ చేశారు. ఆ స్కూటీపై ఉన్న ఛలాన్ల సంఖ్య చూసి ఆయన షాక్‌కు గురయ్యారు. 2016 నుంచి ఈ స్కూటీపై మొత్తం 233 ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన ఛలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వీటి మొత్తం జరిమానా రూ.45,350. సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో జరిమానాలు ఉన్న వాహనాలు త్వరగా పట్టుబడతాయి, కానీ అస్లాం చాకచక్యం పోలీసులను నివ్వెరపరిచింది. ఈ 233 ఛలాన్లలో ఎక్కువ భాగం హెల్మెట్ లేకుండా వాహనం నడిపినందుకే నమోదు అయ్యాయి. ఈ టూవీలర్ ఎక్కువగా కరీంనగర్, హైదరాబాద్, వరంగల్‌లో తిరిగినట్లు పెండింగ్ ఛలానాల రికార్డుల ద్వారా తెలుస్తోంది. పోలీసులు అతని స్కూటీని సీజ్ చేసి, పెండింగ్ జరిమానాలను వసూలు చేసే పనిలో పడ్డారు.

# పవన్ కళ్యాణ్ ఎంట్రీ.. డీఎంకే, బీజేపీ మధ్య మాటల యుద్ధం!

**మధురై జూన్ 22:-** తమిళనాడులో కార్తికేయుడి భక్తులతో బీజేపీ నిర్వహిస్తున్న మురుగన్ మహా భక్త సమ్మేళనం రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచింది. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంట్రీతో డీఎంకే, బీజేపీ మధ్య మాటల యుద్ధానికి కారణం అయ్యింది. అమ్మ తిడల్, పాండికొవిల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనానికి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నుంచి దాదాపు ఐదు లక్షల మందికి పైగా భక్తులు హాజరు అయ్యారు ఎన్నికలకు ఎడాది ముందుగానే సై అంటే సై అంటున్న పార్టీలు.. ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకుండా అడుగులు వేస్తున్నాయి. మధురై వేదికగా జరగనున్న సుబ్రహ్మణ్యస్వామి భక్తుల మనాడుపై రాజకీయ రచ్చ మొదలైతే.. ముగింపు డిప్యూటీ సీఎం పవన్ ఎలా ఇస్తారో అనే ఆసక్తి నెలకొంది.తమిళనాడులో మరోసారి డీఎంకే వర్సెస్ బీజేపీగా రాజకీయ రచ్చ మొదలైంది. హిందూమున్నని అనే హిందూ సంస్థ తలపెట్టిన మురుగన్ భక్తుల మహానాడు ఈ వివాదానికి దారి తీసింది. భక్తి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోంది అంటూ డీఎంకే టార్గెట్ చేస్తుంటే.. అదే రీతిలో కౌంటర్ ఎటాక్ దిగారు బీజేపీ నేతలు. అయితే భక్తుల సమ్మేళనం కోసం అనుమతులు ఇవ్వకుండా అడ్డుకుంటుందంటూ నిర్వాహకులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు అనుమతినిచ్చి, భద్రత కల్పించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. మధురై వేదికగా జరిగే ఈ భక్తుల మహానాడుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. హిందూమున్నణి సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మురుగన్ మహా భక్త సమ్మేళనం జరిగింది ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్, పవన్ కల్యాణ్, సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, తమిళనాడులోని బీజేపీ ప్రముఖులు హాజరయ్యారు సనాతనధర్మ హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సభ ప్రదేశంలోనే తమిళనాడులోని సుబ్రహ్మణ్య స్వామి వివిధ ఆలయాల నమూనాలతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. భక్తుల సమ్మేళనం పేరుతో హిందువులందరిని ఏకం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ కార్యక్రమం నేపథ్యంలో నిన్నటి డీఎంకే, బీజేపీ మధ్య మాటలు యుద్ధం పిక్స్ కి చేరింది. తమిళనాడులో ఏడాది లోపు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా డీఎంకే ప్రభుత్వాన్ని పడగొట్టి అధికారులకు రావాలని బీజేపీ అవకాశం ఉన్న ఆయన అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షమైన ఏటీఎంకేని తమ వైపు తిప్పుకుని, కూటమిని ఏర్పాటు చేసి ఓటు బ్యాంకు కలిగిన మరికొన్ని పార్టీలను ఓటమిలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి కూటమి ఏర్పాటు చేయడంతో పాటు హిందూత్వ అజెండాను కూడా అవకాశం వచ్చినప్పుడల్లా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. గత ఏడాది మధురై వేదికగా తమిళనాడు ప్రభుత్వం మురుగన్ తిరువిళా పేరుతో ఉత్సవాలను నిర్వహించింది. మురుగన్ అంటే సుబ్రహ్మణ్యస్వామికి మరో పేరు. హాలో సుబ్రహ్మణ్యస్వామి తిరునాళ్లు పేరుతో చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. డీఎంకే అంటే హేతువాద సిద్ధాంతాలకు పెట్టింది పేరు అన్నట్టు తమిళనాడులో పెద్ద ప్రచారం ఉంది. హిందూ వ్యతిరేక పార్టీ అంటూ ఆరోపణ చేస్తూనే ఉంది. ఈ ఆపవాదును దూరం చేసుకునేందుకే డీఎంకే సైతం సుబ్రహ్మణ్యస్వామి తిరునాళ్లు పేరుతో మత రాజకీయం చేసిందని అప్పట్లో బీజేపీ



కూడా విమర్శలు చేసింది. ఇప్పుడు అదే మదురై వేదికగా మురుగన్ భక్తుల మహానాడు పేరుతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుబ్రహ్మణ్యస్వామి భక్తులందరూ ఒకే వేదికగా తీసుకువచ్చేందుకే ఈ సమ్మేళనం చేపడుతుంది. అయితే ఈ కార్యక్రమం వెనక బీజేపీ ఉంది అనేది డీఎంకే ఆరోపణ. రాజకీయంగా లాభనష్టాలను బేరీజు వేసుకుని ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. మురుగన్ మహానాడు నిర్వహించడం వల్ల రాష్ట్రంలో బీజేపీ పరపతి పెరిగే అవకాశమే లేదన్నారు డీఎంకే ఎంపీ కనిమొళి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తామిప్పుడు మురుగన్‌ను చేతులకెత్తుకున్నామని, త్వరలో రాష్ట్రంలో అధికారాన్ని కూడా హస్తగతం చేసుకుంటామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మురుగన్ మహానాడు నిర్వహించడం వల్ల రాష్ట్రంలో బీజేపీ బలం ఏ మాత్రం పెరిగే అవకాశమే లేదని.. మాకు హిందువులపై గౌరవం ఉంది కాబట్టి మేము తోలితా వేడుకలు నిర్వహించామన్నారు. ఈ సభకు సీఎం యోగి ,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరవుతున్న నేపథ్యంలో ఇది రాజకీయ సభ కాకుండా మరి ఏమిటని డీఎంకే నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక గత ఏడాది డీఎంకే ప్రభుత్వం ఇదే మధురై వేదికగా చేపట్టిన మురుగన్ తిరువిళా కూడా రాజకీయ ప్రయోజనాల కోసం కాకపోతే, మరేంటని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ సమ్మేళనం కోసం గత 15 రోజులుగా యోగి, పవన్ సహా బీజేపీ నేతలు ఉపవాసం చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఈ మధ్యకాలంలో పవన్ తరచూ తమిళనాడు పర్యటిస్తున్నారు. గతంలో వారం రోజులు పాటు తమిళనాడులో ఉన్నటువంటి ఆలయాలను సందర్శించిన పవన్ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్లలో సెమినార్లో సైతం పాల్గొన్నారు. ఆ సమయంలో డీఎంకే టార్గెట్గా పవన్ చేసిన విమర్శలు తమిళనాడులో తీవ్ర చర్చికి దారితీసాయి. అది బాగా ఉపయోగపడిందని, కనీసం డీఎంకే సమాధానం చెప్పేలేని విధంగా డీఎంకేను ఇరకాటంలో పవన్ పెట్టారని అభిప్రాయపడు తున్నారట బీజేపీ, ఎఐడీఎంకే సీనియర్ నేతలు. ఇదే విషయాన్ని బీజేపీ పెద్దలకు సైతం తమిళనాడు నేతలు వారి పోటీ ఇచ్చినట్టు సమాచారం. ఇక సనాతన ధర్మ యాత్రను తిరుపతిలో చేపట్టి అక్కడ నిర్వహించిన బహిరంగ సభలను డీఎంకేను, డిప్యూటీ సీఎంగా ఉన్న ఉదయనిది స్టాలిన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు పవన్. తమిళనాడులో వేలాది హిందూ దేవాలయాలను డీఎంకే కూల్చివేసిందన్నారు. ఇప్పుడు డీఎంకేకి కౌంటర్గా ఏర్పాటు చేస్తున్న మహా సమ్మేళనానికి సైతం ఏపీకి వచ్చి మరి బీజేపీ అధ్యక్షుడు పవన్ ను తమిళనాడుకు ఆహ్వానించడం వెనుక కారణాలు ఇదే అంటున్నారు. ఇలా తమిళనాడులో మరోసారి మధురై వేదికగా జరగనున్న సుబ్రహ్మణ్యస్వామి భక్తుల మహానాడు అంశం వేదికగా రాజకీయ రచ్చ మొదలైంది.


# అప్పట్లో హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లు

**• మోడీ వచ్చాక ఉగ్రవాదుల జాడేలేదు..?**

**హైదరాబాద్ జూన్ 22:-** ఏడాదిగా మల్కాజ్గిరి పార్లమెంట్‌లో ఈటెల రాజేందర్ చేసిన అభివృద్ధిని వివరించడానికి ఈ సభ ఏర్పాటు చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. 11 ఏళ్లుగా మోడీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 11 ఏళ్ల పరిపాలన చేయడానికి ప్రజలు ఆమోదం తెలిపిన ప్రభుత్వం మోడీ ప్రభుత్వమని కొనియాడారు. మరో 11 ఏళ్ల మోడీ పరిపాలన ప్రజలు కోరుకుంటున్నారని.. యూపీఏ ప్రభుత్వంలో ఏ వార్త చూసినా కుంభకోణాలు, అవినీతి పై వార్తలు వచ్చేవన్నారు. అందుకే 2014 లో దేశ ప్రజలు అవినీతి ప్రభుత్వం కాదని, మోడీని ప్రధాని గా చేశారని తెలిపారు. ఏ ఒక్క రోజు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వంపై అవినీతి జరిగినట్లు వార్తలు రాలేదని చెప్పారు.. అప్పట్లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేదని.. అప్పుడు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉండేదని విమర్శించారు.. ఇప్పుడు అద్భుతమైన పరిపాలన ప్రజలు చూస్తున్నారన్నారు.అభివృద్ధి లో దేశం ఎలా ముందుకు వెళ్ళాలో ప్రపంచానికి తెలిసేలా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.. అప్పుడు పాకిస్థాన్ ఆడిందే ఆటగా ఐఎస్ఐ ఏజెంట్ల ద్వారా దేశాన్ని అంతలాకుతలం చేసిందని.. అప్పుడు లుంబినీ పార్క్, గోకుల్ చాట్, దిల్సుక్‌నగర్‌లో బాంబు పేలుళ్లు జరిగాయని గుర్తు చేశారు. ఇప్పుడు ఎక్కడా కూడా ఉగ్రవాద చర్యలకు తావు లేకుండా మోడీ




ప్రభుత్వం చేసిందని తెలిపారు. అప్పుడు ఉగ్రవాద దాడి జరిగితే పోలీసులు కూడా ఏమి చేయలేని పరిస్థితి ఉండేదని.. కానీ, మోడీ ప్రభుత్వంలో ఉగ్రవాద దాడికి సర్జికల్ స్ట్రైక్ జరిగిందని చెప్పారు.. మొన్న కూడా ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రధాని మోడీ మన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించారని కొనియాడారు. అమెరికాను తలతన్నే విధంగా మన దేశంలో రోడ్లు నిర్మించారని.. జాతీయ రహదారులను అనుసంధానం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి సొంతమన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క రైల్వే స్టేషన్ డెవలప్ కాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు." కానీ మోడీ మాన రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేశారు.. విద్యుత్ లేకుండా ఏ గ్రామం కూడా ఉండొద్దని మోడీ తలచుకుని.. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరా అందించారు. కొంత మంది రాజకీయ పార్టీలు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారు.. అప్పుడు ప్రపంచ స్థాయిలో అధినేతల మీటింగ్ జరిగితే మన ప్రధాని ఎక్కడున్నాడని వెతుక్కునే పరిస్థితి ఉండేది.. కానీ ఇప్పుడు మోడీ ప్రధాని అయ్యాక ముందు వరసలో మన ప్రధాని కనిపిస్తున్నారు.. గతంలో ఏదైనా దాడి జరిగితే.. క్యాండిల్ లైట్లతో ర్యాలీ తీసేవాళ్ళం.. కానీ ఇప్పుడు హైదరాబాద్ లో తయారైన బ్రహ్మోస్ తో ఎదురు దాడి చేస్తామని పాకిస్థాన్‌కి తెలియజేశాం.. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ ఒక కుటుంబానికి బలి అయ్యింది.. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల పాలు చేసింది కేసీఆర్ కుటుంబం.. ఒక నియంత పాలనతో రాష్ట్రాన్ని వెనుకకు నెట్టారు.. ప్రజలు విసుగు చెంది మార్పు కోరుకున్నారు.. కేసీఆర్ ను గద్దె దించాలని నిర్ణయించుకున్నారు.. కానీ., రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన చేతకాని హామీలతో మరోసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కి అధికారం ఇచ్చారు.. రైతులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, మహిళకు అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారం చేపట్టింది కాంగ్రెస్.. ఇపుడు అధికారం చేపట్టాక ఏమీ చేయలేక పోతున్నా అంటున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీరాలంటే అది బీజేపీ తోనే సాధ్యం.. రాష్ట్ర అప్పులను తీర్చి.. ప్రజలకి అభివృద్ధి అందించాలి అన్నా బీజేపీ తోనే సాధ్యం.. తెలంగాణ ఆకాంశ తీరాలాంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అధికారాన్ని అందించాలని కోరుతున్నాను.." అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజలకు సేవ చేస్తున్న ఈటెల రాజేందర్‌ను అభినందిస్తున్నట్టు తెలిపారు.




## హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడిగా దేవరపల్లి సురేష్ రెడ్డి

**యాదాద్రి,జూన్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామ పంచాయతీ మధిర రోంటకోల్ గ్రామానికి చెందిన దేవరపల్లి సురేష్ రెడ్డిని గ్రేటర్ హైద రాబాద్ లోని హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ ఉపాధ్య క్షుడిగా బిజెపి పార్టీ జిల్లా నాయకత్వం నియమించి ంది.హయత్ నగర్ డివిజన్ బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వానపల్లి శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళెం జీవన్ రెడ్డిలు నియమాక పత్రాన్ని దేవరపల్లి సురేష్ రెడ్డికి అందచేసినారు. ఈ పదవిలో తనను నియమించినందుకు జిల్లా బిజెపి పార్టీ నాయకత్వ మునకు, తన నియామకానికి సహకరించిన నాయకులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవరపల్లి సురేష్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్లో బిజెపి పార్టీ అభివృద్ధికి శ్రాయశక్తులా కృషి చేస్తానని తెలియజేసారు.

## నూతనంగా హెూటల్ దీప్తి ప్రారంభోత్సవం

**యాదాద్రి,జూన్ 22:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం హైదరాబాద్ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్ దీప్తి ఆదివారం ఎం.డిలు బాల్ రెడ్డి, రవిందర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన భవనంలో నూతనంగా దీప్తి హెూటల్ ఏసీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రాంత ప్రజలకు హైదరాబాద్ ప్రయాణికులకు యాదాద్రి యాత్రికులకు గొప్ప శుభవార్తగా తెలుపుతూ.. రుచి శుచి నాణ్యమైన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా హెూటల్ పరిశ్రమలలో అనుభవం కలిగిన వంట మాస్టర్లచే మంచి నాణ్యమైన భోజనం అందిస్తున్నమని,శుభకార్యాలకు, మినీ ఫంక్షన్లకు మా దీప్తి హెూటల్ ద్వారా ఫుడ్ సప్లై చేస్తున్నామని జిల్లా మరియు పట్టణం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు

# విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతున్న అమెరికా

**• అమెరికా యుద్ధోన్మాదాన్ని -బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించండి • సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ • రామన్నపేటలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు**

**రామన్నపేట జూన్ 22:**అమెరికా యుద్దోన్మాదపు కాంక్షతో ప్రపంచ దేశాలను అల్లా కల్లోలం చేసేందుకు ప్రయత్ని స్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. స్థానిక జెపి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన మొదటి రోజు ప్రారంభం కావడం జరిగింది. ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పద్దతి లింగయ్య ఆవిష్కరించగా, అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు.రాజకీయ శిక్షణ తరగతుల్లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహాంగిర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికా ప్రపంచంలో ఆయుధ సంపత్తితో ఆధిపత్యం చేస్తూ ఇజ్రాయిల్ వంటి దేశాలతో విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక విచక్షణ లేకుండా మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తన ఆంక్షలు ధిక్కరిస్తూ నిలబడుతున్న ఇరాన్, పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రభుత్వం సామాన్యులపై బాంబుల వర్షం కురిపిస్తుంది. భారత్ -పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధాన్ని




సంబంధంలేని ట్రంప్ మాట్లాడి యుద్ధం నేనే ఆపానని చెప్పి మరోవైపు ఇతర దేశాలపై పైశాచికంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అమెరికా యుద్దోన్మాదాన్ని,సామ్రాజ్యవాద కాంక్షను భారత దేశ ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు ఖండించాలని అన్నారు. సిపిఎం కార్యకర్తలు ప్రస్తుత రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొని గ్రామీణ స్థాయి ప్రజలకు వివరించాలని అన్నారు.**మనుషుల మద్య మత వైషమ్యాలు పెంచుతున్న బిజెపి** మనుషుల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించి విచ్ఛిన్నకర పాలన కొనసాగిస్తున్న బిజెపి విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. మతం- మతోన్మాదం అంశంపై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో పరిపాలన కొనసాగిస్తూ భారత రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువల్ని దెబ్బతీస్తుంది అన్నారు. బిజెపి మత ఉన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,వేముల సైదులు, బొడిగె రజిత, అవనగంటి నగేష్, గాదె నరేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం, తాళ్లపల్లి జితేందర్,కునూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, గంగాదేవి మల్లేశం, గన్నబోయిన శ్రీనివాస్, నాగటి అంజయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్నా రాజకీయాల్లోకి వెళ్లను

# గంగూలీ షాకింగ్ కామెంట్స్



మజీ క్రికెటర్లు సెకండ్ ఇన్నింగ్స్‌లో రాజకీయాల్లోకి వెళ్తారు. లేదంటే కోచింగ్ బాధ్యతలు చేపడుతారు. అంతర్జాతీయంగా పలువురు మాజీలు చేస్తున్న పని ఇదే. పొలిటిక్స్‌లో చేరి మంత్రి లేదంటే ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావాలేగానీ ఎవరైనా 'సై' అంటారు. అయితే.. టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ మాత్రం తనకు ఏమాత్రం ఇష్టం లేదని చెబుతున్నాడు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయనకు రాజకీయాల్లోకి వెళ్తారా?.. టీమిండియా కోచ్ అవుతారా? అనే ప్రశ్న ఎదురైంది. అందుకు దాదా ఆసక్తికర సమాధానం చెప్పాడు.వచ్చే ఏడాది బెంగాల్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్‌గా, బీసీసీఐ పూర్వ బాస్‌గా పాపులర్ అయిన దాదా రాజకీయాల్లోకి వస్తానడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదే ప్రశ్నను ఇంటర్వ్యూలో అడగగా తనకు మాత్రం రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేదంటున్నాడీ మాజీ సారథి. మరి క్రికెట్ కోచ్ అవుతారా?.. మహిళల క్రికెట్ పురోగతికి కృషి చేయా రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేదంటున్నాడీ లనుకుంటున్నారా? అనే ప్రశ్నకు అవునని బదులిచ్చాడు గంగూలీ. అవకాశం లభిస్తే కోచ్‌గా భారత క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించాలని భావిస్తున్నానని తన మనసులోని మాట చెప్పాడీ వెటరన్ క్రికెటర్.'నేను ఆటకు వీడ్కోలు పలికి 25 ఏళ్లు కావొస్తోంది. ఆ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడినయ్యాను. భారత క్రికెట్‌కు మరింత సేవ చేయాలనుంది. ముఖ్యంగా నాకు ప్రస్తుతం 50 ఏళ్లు. నేనైతే కోచింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ, ఏం జరుగుతుందో చెప్పలేం కదా. రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. నేను ఏ పార్టీలోనూ చేరడం లేదు. ప్రతి ఏడాది నన్ను పొలిటిక్స్‌లో చేరమని అడుగుతుంటారు. ఎందుకో తెలియదు నా మనసు మాత్రం అటువైపు మళ్లడం లేదు. రాజకీయాలు మీరు అనుకున్నంత తేలికేమీ కాదు. ముఖ్యమంత్రి పదవి ఇస్తామన్నా సరే నేను అటుగా వెళ్లేది లేదు. సో. అందుకే రాజకీయాలను నాకు సంబంధం లేని విషయమని నేను అనుకుంటాను' అని గంగూలీ తెలిపాడు.భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ అనగానే లార్డ్స్ మైదానంలో చొక్కా విప్పేసి అతడు చేసిన విజయగర్జనే గుర్తుకు వస్తుంది. కళ్లు చెదిరే సిక్సర్లతో అలరించిన దాదా.. సారథిగా టీమిండియాకు దూకుడు నేర్పాడు. రిటైర్మెంట్ తర్వాత బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. ఆ అనంతరం బీసీసీఐ బాస్‌గా సేవలందించాడు గంగూలీ. అనంతరం ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్(కు రెండు దఫాలు టీమ్ డైరెక్టర్‌గా కొనసాగాడు.

### అరుదైన జబ్బుతో 23 ఏళ్ల పోరాటం..

# కన్నుమూసిన మాజీ పేసర్



ఇంగ్లండ్ క్రికెట్ ఒక దిగ్గజ ఆటగాడిని కోల్పోయింది. పేసర్‌గా ఆ జట్టుకు చిరస్మరణీయ సేవలందించిన మాజీ పేసర్ డేవిడ్ వాలెంటైన్ లారెన్స్ కన్నుమూశాడు. అరుదైన మోటార్ న్యూరాన్ జబ్బుతో బాధపడుతున్న లారెన్స్ ఆదివారం తుదిశ్వాస విడిచాడు. 23 ఏళ్లుగా ఎంన్‌డీతో పోరాడిన లారెన్స్ 61 ఏళ్ల వయసులో మరణించాడు. ఆయన మృతి పట్ల ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు విచారం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.మోటార్ న్యూరాన్ డిసీజ్ అనేది ప్రాణాంతకమైనది. ఇది ఆయుష్షను తగ్గించే ఒకరకమైన న్యూరలాజికల్ డిసీజ్. కండరాలను బలహీనం చేసే ఈ జబ్బు కొన్ని నెలల్లో తీవ్రంగా మారుతుంది. ఈ వ్యాధి కారణంగా చక్రాల కుర్చీకే పరిమితమైన ఆయన 61 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. 1964 జనవరి 28న జన్మించిన లారెన్స్ గ్లౌసెస్టర్‌షైర్ తరఫున ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 170 మ్యాచుల్లో 477 వికెట్లు తీసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు లారెన్స్. పేస్ సంచలనంగా మారిన అతడు 1988లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి 1992 మధ్య ఈ పేసర్ ఐదు టెస్టులు మాత్రమే ఆడాడు. కానీ, తన సంచలన ప్రదర్శనతో ఇంగ్లండ్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు లారెన్స్. 1991లో వెస్టిండీస్‌పై 5 వికెట్ల ప్రదర్శన కనబరిచాడీ పేస్ గన్. ఆ మ్యాచ్‌లో డేంజరస్ వివ్ రిచర్డ్స్ వికెట్ తీసింది ఆయనే. ఆ టెస్టుతో ఒక్కసారిగా హీరో అయిన లారెన్స్ ఆశ్చర్యంగా ఆటకు దూరమయ్యాడు. న్యూజిలాండ్ పర్యటనలో వెల్లింగ్‌టన్ టెస్టు ఆడుతుండగా ఆయన మోకాలికి గాయమైంది. అయితే.. వైద్య పరీక్షల్లో ఆయనకు మోటార్ న్యూరాన్ డిసీజ్ ఉందని తేలింది. దాంతో, సర్జరీ అనంతరం లారెన్స్ ఆటకు దూరమయ్యాడు.

### ఇంగ్లండ్‌కు హార్ట్ బ్రేక్.. సెంచరీకి ఒక్క పరుగు దూరంలో



**లీడ్స్** టెస్ట్ రసకందాయంలో పడింది. అటు భారత్, ఇటు ఇంగ్లండ్ నువ్వానేనా అంటూ తలపడుతుండటంతో సెషన్ సెషన్‌కు పోరు మరింత ఆసక్తికరంగా సాగుతోంది. టీమిండియా చేసిన 471 పరుగుల భారీ స్కోరు ఇంగ్లీష్ టీమ్ అందుకోదేమోనని చాలా మంది అభిమానులు అనుకున్నారు. అందుకు తగ్గట్లే 276 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టు 350 పరుగులు చేసినా గొప్పేలా కనిపించింది. కానీ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ క్రీజులో స్తంభంలా పాతుకుపోయాడు. జేమీ స్మిత్ (40)తో కలసి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయితే దురదృష్టవశాత్తూ రాంగ్ టైమ్‌లో వికెట్ పారేసుకున్నాడు.ఏకాగ్రత దెబ్బ తినడంతో.. మూడో రోజు ఆటలో బ్రూక్ బ్యాటింగ్ హైలైట్‌గా నిలిచింది. 112 బంతుల్లో 11 బౌండరీలు, 2 సిక్సులతో కలిపి 99 పరుగులు చేశాడీ స్టార్ బ్యాటర్. సెంచరీ సరిగ్గా ఒక్క పరుగు ముందు అతడు ఔట్ అయ్యాడు. భారత యువ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు బ్రూక్. అప్పటివరకు ఎంతో ఓపిగ్గా బ్యాటింగ్ చేస్తూ వచ్చిన అతడు.. సెంచరీ మార్క్‌ను అందుకోవాలనే తాపత్రయంలో వికెట్ పారేసుకున్నాడు. అందుకు మూడు ఓవర్ల ముందు మహ్మద్ సిరాజ్‌తో గొడవకు దిగడం బ్రూక్ ఏకాగ్రతను దెబ్బతీసినట్లు కనిపించింది. అతడి ఔట్‌తో స్టేడియంలోని ఫ్యాన్స్ ఒక్కసారిగా నిరాశకు గురయ్యారు. దీనికి సంబంధించిన విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్రూక్ బాగా ఆడాడని, సెంచరీ పూర్తి చేస్తే బాగుండేదని కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులకు ఆలౌట్ అయింది. బ్రూక్ సెకండ్ హయ్యెస్ట్ స్కోరర్‌గా నిలిచాడు.

### బుమ్రా పాంచ్ పటాకా.. రెండో సెషన్‌లోనే ఇంగ్లండ్ ఆలౌట్



హెడింగ్లే టెస్టులో భారత పేసర్ల ధాటికి ఇంగ్లండ్ కుప్పకూలింది. జస్ప్రీత్ బుమ్రా(5-83) విజృంభణతో రెండో సెషన్‌లోనే ఆతిథ్య జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. ఓలీ పోప్(106), హ్యారీ బ్రూక్ (99)రాణించడంతో భారీ స్కోర్ దిశగా పయనించిన ఇంగ్లండ్‌ను ప్రసిధ్ కృష్ణ(3-128) దెబ్బకొట్టాడు. ఆ తర్వాత బుమ్రా తన పేస్ చూపిస్తూ టెయిలెండర్లను పెవిలియన్ చేర్చాడు. దాంతో స్టోక్స్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులకే పరిమితమైంది. భారత్‌కు 6 రన్స్ రూపంలో స్వల్ప ఆధిక్యం లభించింది. టీ బ్రేక్ తర్వాత టీమిండియా రెండో ఇన్నింగ్స్ ఆడనుంది.భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు రసవత్తరంగా సాగుతోంది. మూడో రోజు భారత పేసర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు విలవిలలాడారు. తొలి సెషన్‌లోనే ఓలీ పోప్(106)ను ఔట్ చేసిన ప్రసిధ్ కృష్ణ ఆతిథ్య జట్టును దెబ్బ తీశాడు. అయితే.. కెప్టెన్ బెన్ స్టోక్స్(20) ఇన్నింగ్స్‌ను నిలబెట్టిన హ్యారీ బ్రూక్(99) జట్టు స్కోర్ 300 దాటించాడు. సిరాజ్ ఓవర్లో గల్లీలో యశస్వీ క్యాచ్ జారవిడవడంతో బతికిపోయిన బ్రూక్.. సిక్స్, ఫోర్‌తో సెంచరీకి చేరువయ్యాడు. కానీ, ప్రసిధ్ తెలివిగా విసిరిన బంతిని నియంత్రణ లేకుండా

### ముడి చమురు ధరలకు రెక్కలు..

# అమెరికా దాడులతో ఆందోళనలు



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం మరో మలుపు తిరిగింది. అణుస్థావరాలపై వైమానిక దాడులతో అమెరికా కూడా రంగంలోకి దిగింది. దీంతో, చమురు ధరలు పతాక స్థాయికి చేరతాయన్న ఆందోళనలు మార్కెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. బ్యారెల్ ధర 120 డాలర్లకు చేరుకోవచ్చన్న అంచనాలు జనాలను కలవరపెడుతున్నాయి.గల్ఫ్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే ముడి చమురులో అధిక శాతం హార్ముజ్ జలసంధి మీదుగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతోంది. అమెరికా దాడుల తరువాత ఈ ప్రాంతంపై యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ మార్గంలో ప్రయాణించే అమెరికా సరకు రవాణా నౌకలను టార్గెట్ చేస్తామని హౌతీలు ఇప్పటికే హెచ్చరించారు. ఇటీవల బ్రెంట్ క్రూడ్ ఆయిల్ (ముడి చమురు) బ్యారెల్ ధర 79 డాలర్లకు చేరి తరువాత మళ్లీ నెమ్మదించింది. అమెరికా దాడుల తరువాత హార్ముజ్ జలసంధిలో సరకు రావాణాకు తీవ్ర అంతరాయాలు ఏర్పడితే ధరలు 120 నుంచి 130 డాలర్లు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సరకు రావాణ నౌకల ఇన్సూరెన్స్ ప్రీమియం ఖర్చులు రెట్టింపవుతాయి. ముప్పు తగ్గించుకునేందుకు నౌకలను ప్రత్యామ్నాయ మార్గాల్లో తరలించాల్సి రావచ్చు.యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగొచ్చన్న అంచనాల నేపథ్యంలో ఇప్పటికే ఎస్ అండ్ పీ నాస్‌డాక్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పెట్టుబడిదారులు రక్షణాత్మక ధోరణికి దిగడంతో అమెరికా డాలర్, బంగారానికి డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడులకు దిగితే దీని ఫలితాలు రేపటి మార్కెట్ ట్రేడింగ్‌లో స్పష్టంగా కనిపిస్తాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ తీరుతెన్నులను అంటంచితే ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరిగి విపత్కర పరిస్థితులకు దారి తీయొచ్చని అంటున్నారు.ఇరాన్‌పై ఒత్తిడిని పెంచేందుకే ఈ దాడులు చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భరోసా ఇచ్చారు. ఇరాన్‌ను మళ్లీ చర్చలకు లాక్కురావాలన్నదే తమ ఉద్దేమని అన్నారు. మళ్లీ దాడులు చేసేందుకు ఎలాంటి యోచనా లేదని కూడా స్పష్టం చేశారు. అయితే, అమెరికా, మిత్రదేశాల ఆస్తులపై ఇరాన్ ప్రతీకార దాడులకు తెగబడొచ్చన్న భయాల నడుమ ఆయా దేశాలు హైఅలర్ట్ ప్రకటించాయి.

# గృహ రుణం తీసుకుంటున్నారా




ప్రతి వ్యక్తికి సొంతింటిపై ఆశ ఉంటుంది. అయితే కొద్దిమందికి మాత్రమే అప్పు చేయకుండా సొంతిల్లు సమకూర్చుకునే ఆర్థిక స్థోమత ఉంటుంది. మిగతా వారు బ్యాంకులు లేదా గృహ ఫైనాన్స్ కంపెనీ (హెచ్‌ఎఫ్‌సీ)ల నుంచి ఎంతో కొంత అప్పు చేయాల్సిందే. అయితే ఇక్కడ వడ్డీ రేటు విషయంలో జాగ్రత్త పడాలి. లేకపోతే వడ్డీల మీద వడ్డీలు చెల్లించలేక ఆపసోపాలు పడాలి.ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్నారు పెద్దలు. అప్పు చేసి సొంతిల్లు సమకూర్చుకోవడం మరింత కష్టం. అనేక షరతులకు ఒప్పుకుంటే గాని బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు హోమ్ లోన్లు ఇవ్వవు. ఈ ఇచ్చే చలన (ఫ్లోటింగ్) వడ్డీ రేటు రుణాలపై మూడు ప్రామాణికాల ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయిస్తారు. అవేంటంటే ?రెపో ఆధారిత వడ్డీ రేటుఈ వడ్డీ రేటు బ్యాంకులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఇచ్చే స్వల్పకాలిక వడ్డీ రేటు.. 'రెపో రేటు'పై ఆధారపడి ఉంటుంది. ఈ రెపో రేటుకు మరికొద్దిగా కలుపుకుని బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు గృహ రుణాల వడ్డీ రేటును నిర్ణయిస్తాయి. ఆర్‌బీఐ రెపో రేటు సవరించినప్పుడల్లా మూడు నెలల్లోగా ఈ రుణాల వడ్డీ రేటును సవరిస్తారు. అయితే ఇటీవల చాలా బ్యాంకులు ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన వారం పది రోజుల్లోనే ఆ లాభాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేస్తున్నాయి. ఎంసీఎల్‌ఆర్ ఆధారిత రుణాలుగత ఏడాది కాలంలో సమీకరించిన నిధులపై చెల్లించే వడ్డీ రేటు ఆధారంగా బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు ఈ ఎంసీఎల్‌ఆర్ వడ్డీ రేటును నిర్ణయిస్తాయి. రెపో ఆధారిత రుణాలతో పోలిస్తే ఈ రుణాలపై వడ్డీ రేటు కొద్దిగా ఎక్కువే. నిధుల సమీకరణ వడ్డీ రేటు తగ్గినా బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు రుణగ్రస్తులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేసేందుకు ఆరు నెలల నుంచి ఏడాది వరకు గడువు తీసుకుంటాయి. వడ్డీ రేట్లు తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రుణాల జోలికి పోకపోవడమే మంచిది.కనీస వడ్డీ రేటుప్రతి బ్యాంకుకు ఒక కనీస వడ్డీ రేటు (పీఎల్‌ఆర్) ఉంటుంది. దీనికి మరికొంత కలుపుకుని బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు గృహ రుణాలు ఇస్తాయి. దేశంలో వడ్డీ రేట్లు తగ్గినా, పీఎల్‌ఆర్ ఆధారిత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలా? వద్దా? ఒకవేళ తగ్గించినా ఎపుడు? ఎంత మేరకు తగ్గించాలి? అనేది పూర్తిగా ఆయా బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీల విచక్షణపై ఆధారపడి ఉంటుంది.ప్రస్తుత పరిస్థితిచలన వడ్డీ (ఫ్లోటింగ్) రేట్లన్నీ రెపో వంటి ఏదో ఒక ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ ఆధారంగా ఉండాలని ఆర్‌బీఐ 2019లో బ్యాంకులను ఆదేశించింది. ఆర్‌బీఐ నివేదిక ప్రారం గత ఏడాది డిసెంబరు నాటికి మొత్తం గృహ రుణాల్లో 60.4 శాతం రెపో రేటు ఆధారితంగా ఉండగా.. 35.6 శాతం రుణాలు ఎంసీఎల్‌ఆర్ ఆధారిత రుణాలు, రెండు శాతం రుణాలు మాత్రమే పీఎల్‌ఆర్ ఆధారిత రుణాలని తేలింది.వడ్డీ రేటు నిర్ణయంబ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు పూర్తిగా పైన పేర్కొన్న ప్రామాణిక వడ్డీ రేట్లపైనే గృహ రుణాలు ఇవ్వవు. వాటికి మరికొంత శాతం కలుపుకుని మాత్రమే రుణాలు ఇస్తాయి. ఈ అదనపు మొత్తం ఎంత? అనేది రుణ మొత్తం, రుణ గ్రహీత పరపతి స్కోరు, రుణ చెల్లింపు కాలవ్యవధి ఆధారంగా నిర్ణయిస్తారు.ప్రస్తుతం దేశంలో వడ్డీ రేట్లు దిగొస్తున్నాయి. ఈ సంవత్సరం ఆర్‌బీఐ ఇప్పటి వరకు కీలక రెపో వడ్డీ రేటును ఒక శాతం కుదించింది. బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలూ వారం పది రోజుల్లోనే ఆ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేశాయి. మంచి పరపతి స్కోరు ఉన్న వారికి బ్యాంకులు ప్రస్తుతం 8 శాతం కంటే తక్కువ వడ్డీకే గృహ రుణాలు ఇస్తున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం కొలిక్కి వచ్చి ధరల సెగ లేకపోతే దేశంలో వడ్డీ రేట్లు ఇంకా తగ్గే అవకాశమే తప్ప పెరిగే అవకాశం లేదన్నది నిపుణుల అంచనా. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని గృహ రుణాలు తీసుకునే వ్యక్తులు ఎంసీఎల్‌ఆర్, పీఎల్‌ఆర్ ఆధారిత వడ్డీ రేట్లకు బదులు రెపో ఆధారిత వడ్డీ రేట్లను ఎంచుకోవడమే మంచిది.ఏది మంచిది?ఎంత ఆదా?ప్రస్తుతం ఎంసీఎల్‌ఆర్, పీఎల్‌ఆర్ ఆధారిత గృహ రుణాలపై బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు 9 శాతానికి పైగానే వడ్డీ రేటు వసూలు చేస్తున్నాయి. మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తులకు కొన్ని బ్యాంకులు 7.35 శాతం వడ్డీ రేటుకే రెపో ఆధారిత గృహ రుణాల ఇస్తున్నాయి. ఈ లెక్కన 20 ఏళ్లలో చెల్లించేలా 9.25 శాతం వడ్డీ రేటుతో ఒక వ్యక్తి రూ.55 లక్షల ఎంసీఎల్‌ఆర్ ఆధారిత గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. దీనిపై అతడు నెలనెలా చెల్లించాల్సిన ఈఎంఐ రూ.50,372. అదే 7.35 శాతం రెపో ఆధారిత వడ్డీ రేటుతో అదే కాలపరిమితితో తీసుకునే రూ.55 లక్షల గృహ రుణంపై చెల్లించాల్సిన ఈఎంఐ రూ.43,084 మాత్రమే. అంటే నెలకు రూ.6,500 చొప్పున 20 ఏళ్లలో రూ.15.76 లక్షల రుణ గ్రహీత పరపతి స్కోరు, రుణ చెల్లింపు వడ్డీ ఆదా అవుతుంది.తేడానే కీలకంరెపో ఆధారిత గృహ రుణాల్లోనూ కొన్ని మతలబులు ఉన్నాయి. కొన్ని బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు రెపో రేటు కంటే 3-4 నాలుగు శాతం అధిక వడ్డీ వసూలు చేస్తాయి. ఈ అధిక మొత్తాన్నే స్ప్రెడ్ (తేడా) అంటారు. ఇది ఎంత తక్కువ ఉంటే అంత మంచిది. లేకపోతే రెపో రేటు తగ్గినా రుణ గ్రహీతలకు పెద్దగా ఒరిగేదేమీ ఉండదు.మార్గం ఎంటి?రెపో, ఎంసీఎల్‌ఆర్, పీఎల్‌ఆర్ ఆధారిత వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటే వాటిని కనీస స్థాయికి తగ్గించమని గృహ రుణాలు ఇచ్చిన బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలను అడగాలి. అందుకు అవి అంగీకరిస్తే సరే. లేకపోతే మీ గృహ రుణాన్ని కనీస రెపో ఆధారిత గృహ రుణం ఇచ్చే బ్యాంకుకు మార్చుకోవడం మంచిది. అయితే ఆ వడ్డీ రేటు తగ్గింపు కనీసం 1 నుంచి 2 శాతమైనా ఉండాలి. లేకపోతే ఈ పోర్టబిలిటీ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు.

### హార్మ్యూజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం

# పెరగునున్న చమురు ధరలు

ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసింది. ఈ క్రమంలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్నది. హార్ముజ్ జలసంధిని మూసివేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ సైతం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధ్రువీకరించింది. ప్రపంచంలో చమురు రవాణాకు హర్మ్యూజ్ జలసంధి కీలకం. ఈ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సంఫరాలో దాదాపు 30శాతం ఇక్కడి నుంచే రవాణా అవుతుంది. భారత్ చమురు దిగుమతులకు సైతం హర్మ్యూజ్ జలసంధి కీలకమే. ఇది




పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంతో కలుపుతుంది. ఇరుకైన ప్రదేశంలో దాదాపు 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఇరుకైన ఛానల్, దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో 40శాతం హర్మ్యూజ్ జలసంధి ద్వా వినియోగించే గ్యాస్‌లో 20శాతం ఇక్కడి నుంచే సరఫరా అవుతుంది. క్రూడాయిల్, గ్యాస్ నౌకలన్నీ ఈ జలసంధి ద్వారానే రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఇరాన్ నిర్ణయం నేపథ్యంలో ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, హర్మ్యూజ్ జలసంధి మూసివేతతో భారత్‌పై ప్రభావం పడే అవకాశాలున్నా.. రష్యా, అమెరికా, బ్రెజిల్ ద్వారా దిగుమతి చేసుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలున్నాయని పరిశ్రమ విశ్లేషకులు తెలిపారు. ఇరాన్ నిర్ణయం నేపథ్యంలో చమురు ధరలు బ్యారెల్‌కు 80 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. క్రూడాయిల్ ప్రస్తుతం

TO-DAY TELANGANA
తెలంగాణ



# నెట్టింట పాపులర్..మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.



# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్

యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టేజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.

# శాలినీ పాండే గ్లామర్ ఎటాక్.. ఈ లుక్ మాములుగా లేదు


టాలీవుడ్‌కు 'అర్జున్ రెడ్డి' సినిమాతో పరిచయమైన శాలినీ పాండే, మొదటి సినిమాతోనే యువతను ఆకట్టుకుంది. క్లాస్ అండ్ క్యూట్ గ్లామర్ తో అద్భుతంగా నటించిన ఆమె ఆ తర్వాత కొన్ని హిందీ సినిమాల్లో కూడా నటించింది. అయితే ఇటీవల గ్లామరస్ అవతారంలో షిఫ్ట్ అవుతూ, హీటెక్కించే ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. తాజా ఫోటోషూట్‌లో శాలినీ వేసుకున్న వైట్ అవుట్‌ఫిట్ నెటిజన్లను షాక్‌కు గురిచేస్తోంది. తాజా ఫోటోలలో శాలినీ తెల్లటి తడిచిన డ్రెస్‌లో కెమెరాకు పోజులిస్తూ అదిరిపోయే లుక్‌ను ప్రదర్శించింది. వర్షంలో తడుస్తున్నట్టుగా, చెయ్యి జుట్టులో పెట్టుకొని, వశీకరణమైన చూపులతో దిగిన ఫోటోలు చూసిన వారంతా షాక్ అవుతున్నారు. ఇది నెమ్మదిగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక సినిమాల విషయానికి వస్తే, శాలినీ పాండే బాలీవుడ్ లో 'జయేశ్‌భాయ్ జోర్దార్' సినిమాలో రణవీర్ సింగ్ సరసన నటించింది. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినా, శాలినీ నటన ప్రశంసలు అందుకుంది. అందులోనూ ఆమె లుక్స్ కాస్త గ్లామర్ టచ్‌తో మారిపోవడం కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రస్తుతం ఆమె హిందీలో ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తోంది. ఆ ప్రాజెక్ట్‌కి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.



# రాజమౌళి మూవీలో విలన్ పాత్ర

## సున్నితంగా తిరస్కరించిన విక్రమ్

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.



# మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమీర్ ఖాన్

తరచు వార్తలో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నం గారితో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకుంది. ' అంటూ అమీర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

